www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -188 శుక్రవారం10 అక్టోబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

## సిజెఐ గవాయ్‌పై దాడి యత్నం కేసు

- రాకేశ్ సభ్యత్వాన్ని రద్దు చేసిన బార్ అసోసియేషన్
- సుప్రీంలో ఎంట్రీని నిషిస్తూ ప్రకటన విడుదల


2లో

## ముంబైలో బ్రిటన్ ప్రధాని స్టార్మర్కు మోడీ స్వాగతం

- ఇరుదేశాల సంబంధాలు బలోపేతంపై స్టార్మర్ వ్యాఖ్యలు
- భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందని కితాబు


2లో

# స్థానిక ఎన్నికలకు బ్రేక్

నోటిఫికేషన్ పైనా స్టే విధిస్తూ ఆదేశాలు
- కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం
- రెండురోజుల పాటు హైకోర్టులో సమగ్ర వాదనలు
-నోటిఫికేషన్ ఇచ్చాక కోర్టులు జోక్యం చేసుకోరాదన్న ఎజి

**హైదరాబాద్, అక్టోబర్9ప్రజావినికిడి,**తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్ పడింది.స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలు జీఓ 9పై హైకోర్టు స్టే విధించింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా స్టే విధించి షాక్ ఇచ్చింది. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై విచారణను 4 వారాలపాటు వాయిదా వేసింది. అనంతరం రెండు వారాల్లోపు అన్ని పార్టీలు కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించిం ది. గురువారం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండో రోజు వాదనలు జరిగాయి. ఈ సందర్భ ంగా ప్రభుత్వ వాదనలు విన్న న్యాయస్థానం.. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించింది. అయితే, జీవో 9 విడుదల అనంతరం హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ మేరకు బుధవారం పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టి నేటికి వాయిదా వేసింది. ఇవాళ మరోసారి విచారణ చేపట్టిన ధర్మసనం.. ప్రభుత్వం తరపు వాదనలు విని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ తాత్కాలికంగా నిలిచిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తరఫున సమగ్రమైన మిగతా2లో...





## రాష్ట్రంలో భారీగా ఐఎఎస్‌ల బదిలీ

- వైద్యారోగ్యశాఖ డైరెక్టర్‌గా కేవీఎన్ చంద్రశేఖర్‌బాబు
- వ్యవసాయ శాఖ డైరెక్టర్‌గా మనజీర్ జిలానీ సమూన్
- ఏపీపీఎస్సీ సెక్రటరీగా పి.రవి శుభాష్

**అమరావతి,అక్టోబర్9ప్రజావినికిడి,** రాష్ట్రంలో భారీగా ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. మొత్తం 31 మంది అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. మిగతా2లో...

## రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

స్థానిక సంస్థల ఎన్నికల పక్రియను నిలిపివేత



2లో





## గట్టిగా యత్నించాం

తీర్పు పరిశీలించాక తదుపరి కార్యారణ- మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి

**హైదరాబాద్,అక్టోబర్9ప్రజావినికిడి,** బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర రాజకీయాలు వేడెక్కుతున్న వేళ, హైకోర్టు స్టేపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హైకోర్టు తీర్పుపై స్పందించారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు కాపీ అందిన తర్వాత పూర్తి మిగతా2లో...



## బిసి రిజర్వేషన్ల జీవో 9పై హైకోర్టు స్టే

# పెంచిన బస్‌చార్జీలు తగ్గించాలి

- రంగారెడ్డి అపార్ట్మెంట్ అద్దెఆర్టీసీ
- నష్టాలను ప్రభుత్వమే భరించాలి
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు
- ఛలో బస్ భవన్ కార్యక్రమంలో ఉద్రిక్తత
- పలువురు బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్
- ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డికి వినతి పత్రం అందజేత

ముషీరాబాద్**అక్టోబర్9ప్రజావినికిడి,**
ప్రభుత్వం అడ్డగోలుగా పెంచిన బస్ చార్జీలను వెంటనే తగ్గించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆర్టీసీ బస్సుల చార్జీల పెంపు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మిగతా2లో...



రాజకీయ ప్రయోజనాలకోసం

## పాకులాట

రేవంత్ సర్కార్ చేతకానితనం వెల్లడైంది
బిసి రిజర్వేషన్లపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**న్యూఢిల్లీ,అక్టోబర్9ప్రజావినికిడి,** కాంగ్రెస్ పార్టీ బీసీలను రాజకీయంగా వాడుకుంటోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. బీసీలకు న్యాయం చేయాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి ఏనాడూ లేదని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లలో ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 9పై హైకోర్టు స్టే విధించడంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. రిజర్వేషన్లలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానం దురదృష్టకరమని పేర్కొన్నారు. రేవంత్ సర్కార్ చేతకాని తనం కారణంగానే.. ఈ తీర్పు వెలువడిందని విమర్శించారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆయన ఆరోపించారు. అందుకే ముందగానే ప్లాన్ 'బీ'ని సిద్ధం చేసుకుని ఇవాళ హైకోర్టులో తూతూమంత్రంగా వాదనలు వినిపించిందని కిషన్ రెడ్డి విమర్శించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే.. సుప్రీంకోర్టు రిజర్వేషన్లపై 50? క్యాప్‌ను నిర్దేశిరచిందని గుర్తు చేశారు. ఈ విషయం తెలిసినా.. రాజ్యాంగపరమైన నిబంధనలపై కనీస అవగాహన లేకుండా రేవంత్ సర్కారు వ్యవహరించిందని పేర్కొన్నారు.

## ఆర్థికవృద్ధికి సహకరించాలి

- నిర్ణయాలు, విధానాలు సంబంధాలు పెంచేలా ఉండాలి
- సుంకాల పెంపు, హెచ్1 బీ వీసాకు నిబంధనలపై సీఎం ఆందోళన
- అమెరికా ప్రతినిధుల బృందంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ

**హైదరాబాద్ప్రజావినికిడి,**
అమెరికా, భారత్ మధ్య ఆర్థిక వృద్ధికి దోహదపడే విధానాలు అనుసరిస్తే ప్రపంచానికి ఆదర్శవంతంగా ఉంటుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారుమిగతా2లో...



## 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

బిఆర్ఎస్, బిజెపిలకు చిత్తశుద్ధి లేదన్న పిసిసి చీఫ్


2లో

రాష్ట్రంలో మోగిన స్థానిక సంస్థల

## ఎన్నికల నగారా

- ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం
- మొదటి విడతలో 292 జెడ్పీటీసీ, 2963 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు

**హైదరాబాద్,అక్టోబర్9ప్రజావినికిడి,** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది. మొదటి విడత జెడ్పీటీసీ , ఎంపీటీసీ ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్‌ను విడుదల చేశారు రిటర్నింగ్ అధికారులు. నేటి నుంచి ఈనెల 11వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల్లో రెండు విడతలుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరుగనున్నాయి. మొదటి విడతలో 31 జిల్లాల్లో 58 రెవెన్యూ డివిజన్లు, 292 జెడ్పీటీసీ, 2963 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్‌లను స్వీకరించనున్నారు.నామినేషన్‌లు వేసే అభ్యర్థు లు కొంత మేర డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. జెడ్పీటీసీ జనరల్ అభ్యర్థి రూ.5000, రిజర్వేషన్ అభ్యర్థి రూ.2,500 డిపాజిట్ చేయాల్సి ఉండగా.. ఎంపీటీసీ నామినేషన్ దాఖలు చేసే జనరల్ అభ్యర్థి రూ.2,500, రిజర్వేషన్ అభ్యర్థి రూ.1,250మిగతా2లో..

# ముంబైలో బ్రిటన్ ప్రధాని స్టార్మర్కు మోడీ స్వాగతం

**ముంబై, అక్టోబర్9ప్రజావినికిడి,** రెండు రోజుల పర్యటనలో భాగంగా బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ భారత్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం ముంబయిలో ప్రధాని మోదీ-స్టార్మర్ భేటీ అయ్యారు. ఈ సమావేశం కోసం రాజ్‌భవన్‌కు వచ్చిన యూకే ప్రధానిని మోదీ స్వాగతించారు. దీనికి సంబంధించిన చిత్రాలను విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. రెండు దేశాల మధ్య బలమైన సంబంధాల కోసం కలిసికట్టుగా అని రాసుకొచ్చారు. జులైలో భారత్-బ్రిటన్ మధ్య 'స్వేచ్ఛా వాణిజ్యఒప్పందం' (ఎఫ్‌టీఏ) కుదిరిన సంగతి తెలిసిందే. దీంతో ఇరుదేశాల ఉత్పత్తులకు పరస్పర మార్కెట్ ప్రవేశం సులభతరం అవుతుందని అప్పట్లో ఇరుదేశాలు ప్రకటించాయి. ఈ ఒప్పందం నేపథ్యంలోనే 125 మంది ప్రతినిధుల బృందంతో స్టార్మర్ భారత్‌కు వచ్చారు. 2028 నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించబోతున్న భారత్‌తో బ్రిటన్ ఒప్పందం.. పురోభివృద్ధికి లాంచ్‌ప్యాడ్‌గా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఐరోపా సమాఖ్య(ఈయూ) నుంచి తాము వైదొలిగిన తర్వాత భారత్‌తో కుదిరిన ఒప్పందం కీలకమైందన్నారు. బ్రిటన్ ఎగుమతి చేస్తున్న ఉత్పత్తులపై భారత్ సగటు టారిఫ్ 15శాతం నుంచి 3 శాతానికి తగ్గనుందని యూకే ప్రభుత్వం వెల్లడించిన సంగతి తెలిసిందే. ద్వైపాక్షిక బంధాలను మరింత విస్తృతం చేయడంపై తాజాగా మోదీ-స్టార్మర్ చర్చలు జరుపుతున్నారు. ముంబయిలోని రాజ్‌భవన్‌లో ఇరు దేశాధినేతలు సమావేశం జరిపారు. అనంతరం సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టార్మర్ మాట్లాడుతూ.. భారత ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలను ప్రశంసించారు. ఈ ప్రయాణంలో తామూ భాగస్వామిగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.భారత్ ఇటీవలే జపాన్‌ను అధిగమించి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. 2028 నాటికి మూడో ఆర్థికశక్తిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రధాని మోదీ నాయకత్వానికి అభినందనలు. ఇక్కడికొచ్చి ఈ పరిస్థితులు చూస్తుంటే మీరు లక్ష్యాన్ని చేరుకునే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఈ ప్రయాణంలో మేము భాగం కావాలనుకుంటున్నాం. వికసిత్ భారత్ స్ఫూర్తితో 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరిస్తోందన్న నమ్మకం ఉంది' అని కీర్ స్టార్మర్ ప్రశంసించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న అక్కసుతో ఇటీవల భారత్‌పై ట్రంప్ విరుచుకుపడిన సంగతి తెలిసిందే. రష్యా, భారత్..వాటి డెడ్ ఎకానమీలను మరింత దిగజార్చుకునే అవకాశముందని వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్య లకు భారత్ దీటుగా బదులిచ్చింది. తాజాగా యూకే ప్రధాని కూడా ట్రంప్ వ్యాఖ్యలను పరోక్షంగా ఉద్దేశిస్తూ కౌంటర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. భారత్-యూకే మధ్య ఖరారైన వాణిజ్య ఒప్పందం గురించి కూడా కీర్ స్టార్మర్ ప్రస్తావించారు. ఇరు దేశాల సంబంధాల్లో ఆ డీల్ ఓ చారిత్రక మైలురాయి అని అభివర్ణించారు. అంతేగాక, నాణ్యమైన ఉన్నత విద్యకు ఈ రోజుల్లో డిమాండ్ పెరుగుతోందని, అందుకే భారత్‌లో మరిన్ని బ్రిటిష్ యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సాంకేతికత, సృజనాత్మకత, కృత్రిమమేధలో భారత్, యూకేల మధ్య పరస్పర సహకారం కొనసాగుతుందని తెలిపారు.

# స్థానిక ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

(మొదటి పేజీ తరువాయి)

కౌంటర్‌ను దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన తర్వాత.. రెండు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లకు సూచించింది. హైకోర్టు ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై సందిగ్ధత నెలకొంది. ఈ క్రమంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై స్టే ఇచ్చింది. రిజర్వేషన్ల అంశంపై విచారణను ఆరువారాలకు వాయిదా వేసింది. నాలుగు బీసీ రిజర్వేషన్లపై రెండురోజుల పాటు సుదీర్ఘంగా వాదనలు విన్న ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గురువారమే స్థానిక సంస్థల ఎన్నికల కోసం నోటిఫికేషన్ విలువడింది. నోటిఫికేషన్‌పై సైతం హైకోర్టు స్టే విధించింది. దాంతో ఎన్నికల ప్రక్రియ నిలిచిపోనున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కోసం ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల జీవో నంబర్ 9ని జారీ చేసింది. ఈ జీవోను సవాల్ చేస్తూ బుట్టెంబారి మాధవరెడ్డి, సముద్రాల రమేశ్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా ఆర్ కృష్ణయ్య, వీ హన్మంతరావుతో పాటు పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు వేశారు. ఆయా అన్ని పిటిషన్లను సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ ప్రారంభించింది. తాజాగా రిజర్వేషన్ల అంశంపై గురువారం సైతం వాదనలు కొనసాగాయి. ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడిందని కోర్టుకు చెప్పారు. కొందరు ఇది నోటిఫికేషన్ కాదంటున్నారని.. అది తప్పని ఏజీ చెప్పారు. నోటిఫికేషన్‌కు సంబంధించిన పత్రులను ఏజీ ధర్మాసనం ఎదుట ఉంచారు. నోటిఫికేషన్ వచ్చాక న్యాయస్థానాల జోక్యం ఉండదని.. నోటిఫికేషన్ వచ్చాక జోక్యం చేయొద్దని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. అయితే, రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని పిటిషనర్లు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రెండువారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లు, ప్రభుత్వానికి నాలుగు వారాలు సమయం ఇచ్చింది. మళ్లీ నాలుగు వారాల తర్వాత రిజర్వేషన్ల అంశంపై విచారణ జరుగనున్నది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండు రోజుల పాటు సుదీర్ఘ వాదనలు జరిగాయి.ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు.

# పెంచిన బస్‌చార్జీలు తగ్గించాలి





**(మొదటి పేజి తరువాయి)**గురువారం ఛలో బస్‌భవన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, ముఠా గోపాల్, సికింద్రాబాద్ రెతిఫైల్ బస్టాండ్ నుంచి బస్సు భవన్‌కు ఆర్టీసీ బస్సులో వచ్చారు. అలాగే, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు, మెహిదీపట్నం నుంచి ఆర్టీసీ బస్సులో బస్సు భవన్‌కు చేరుకున్నారు. ఈ క్రమంలో ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎక్కడికక్కడ బీఆర్ఎస్ కార్యకర్తలను అదుపులోకి తీసుకొని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావును ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్దనే పోలీసులు నిలువరించడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.ఈ క్రమంలో వారు నడుచుకుంటూ బస్ భవన్‌కు చేరుకొని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడుతూ.. అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 20 నెలల పాలనలో ఐదు సార్లు బస్సు చార్జీలు పెంచారనీ, భార్యకు ఫ్రీ అని భర్తకు, పిల్లలకు టికెట్ రేటు డబుల్ చేశారని ఆరోపించారు. ఇప్పటికే జీవో నెంబర్ 53, 54తో కొత్త వాహనాలపై లైఫ్ ట్యాక్స్ పెంచి ప్రజలపై భారం వేశారన్నారు. ఇలా వాహనాల లైఫ్ ట్యాక్స్‌లు, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచుతూ ప్రజల రక్తాన్ని పీల్చుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నగరానికి తలమానికంగా ఉన్న మెట్రో రైలును రేవంత్‌రెడ్డి సర్కారు ఆగం చేసిందన్నారు. శాంతియుతంగా



నిరసన తెలిపే హక్కును కూడా కాలరాసిందని, ఇది ఇందిరమ్మ రాజ్యమా? ఎమర్జెన్సీ పాలన? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

**హైదరాబాద్,అక్టోబర్9ప్రజావినికిడి,**బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అందరికీ తెలుసని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. దేశంలోనే తొలిసారి కులగణన చేసింది తమ ప్రభుత్వమేనని చెప్పారు. బీసీల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలను వాళ్లు గమనిస్తున్నారని చెప్పారు. బీసీలకు మేలు చేయడాన్ని భారత రాష్ట్ర సమితి, భాజపా నేతలు తట్టుకోలేక పోతున్నారని విమర్శించారు. ఈ వ్యవహారంలో భారత రాష్ట్ర సమితి, భాజపా నేతలు హైకోర్టులో ఇంప్లీడ్ కాలేదన్నారు. ఈ పార్టీల నేతలు చరిత్రహీనులుగా మిగిలిపోతారని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో మరోమారు చర్చించి ముందుకు వెళతామని అన్నారు.

# రాష్ట్రంలో మోగిన స్థానిక సంస్థల ఎన్నికల నగారా

(మొదటి పేజీ తరువాయి)

మండల పరిషత్ కార్యాలయాల్లో జెడ్పీటీసీ నామినేషన్లను స్వీకరించ నుండగా.. ఎంపీటీసీ స్థానాలకు క్లస్టర్ స్థాయిలో నామినేషన్లు స్వీకరించనున్నారు. అలాగే సంగారెడ్డి జిల్లాలో తొలి విడతలో జహీరాబాద్, నారాయణఖేడ్ డివిజన్లలోని 12 జెడ్పీటీసీ, 129 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు స్వీకరించనున్నారు అధికారులు. మెదక్ జిల్లాలో మెదక్ డివిజన్ పరిధిలోని 10 జెడ్పీటీసీ, 99 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల స్వీకరణ జరుగనుంది. తెలంగాణలో మొదటి విడత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. మొదటి విడత నోటిఫికేషన్‌ను రిటర్నింగ్ అధికారులు జారీ చేశారు. ఈ నెల 11 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. మొదటి విడతలో 292 జడ్పీటీసీ, 2,964 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. గత నెల 29న రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. మొత్తం ఐదు దశల్లో ఎలక్షన్స్ నిర్వహించన్నారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు- తొలివిడతలో నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 9 కాగా, స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 11, పరిశీలన: అక్టోబర్ 12, నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 15, ఎన్నికల తేదీ- అక్టోబర్ 23, ఓట్ల లెక్కింపు- నవంబర్ 11గా నిర్ణయించారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. తొలి విడత ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు రిటర్నింగ్ అధికారి నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 11 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. తొలి విడతలో 292 జడ్పిటిసిలు, 2964 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. తొలి రెండు దశల్లో ఎంపిటిసి, జెడ్పిటిసి, మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు.

# గట్టిగా యత్నించాం

(మొదటి పేజీ తరువాయి)

అవగాహన చేసుకుని తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. హైకోర్టు 2025 సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు జరపాలని స్పష్టంగా చెప్పింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు మేము గట్టి ప్రయత్నం చేశాం. కానీ, 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వం రిజర్వేషన్ పరిమితిని 50 శాతం కట్‌ఆఫ్ చేసి చట్టం చేసింది. ఆ సమయంలో వారు ఓబీసీ రిజర్వేషన్‌పై ఎలాంటి కసరత్తు చేయలేదని భట్టి విక్రమార్క అన్నారు. ఇప్పుడు బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు మాపై నిందలు వేస్తున్నాయి. కానీ ప్రజలు అమాయకులు కాదు, బీసీ సంఘాల నాయకులు అంతకంటే అమాయకులు కాదు. ఎంపిరికల్ డాటా లేకుండా రిజర్వేషన్ ఇవ్వలేమని కోర్టు అప్పటికే చెప్పింది. అందుకే మేము శాస్త్రీయంగా సిపెక్ సర్వే నిర్వహించాం. దానిని బిల్లు రూపంలోకి తెచ్చాం. ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తపడ్డాం అని స్పష్టం చేశారు. మేము అసెంబ్లీలో ఆమోదించిన బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది. తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన బిల్లును ఆపింది ఎవరు? బీజేపీ ప్రభుత్వం కదా? వాళ్లే బీసీలకు న్యాయం అడ్డుకుంటున్నారు. బీఆర్ఎస్ 50 శాతం స్లాబ్ దాటకు ఒడా చట్టం చేసిందంటే అదే నిరూపణ. బీసీల నోటికాడి ముద్ద ను రెండు పార్టీలు లాక్కున్నాయని భట్టి విమర్శించారు. అందుకే మేము జీఓ 9 జారీ చేశాం. సర్వేలో పాల్గొనని పార్టీలు ఇవాళ మాపై విమర్శలు చేస్తూ తగుద నమా అంటున్నాయి. మిమ్మల్ని ప్రజలు క్షమించరు. న్యాయ స్థానాల్లో, రాజకీయంగా కూడా 42 శాతం రిజర్వేషన్ కోసం మా పోరాటం కొనసాగుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశా రు. మేము బీసీ రిజర్వేషన్ల కోసం ధర్నాలు చేసినప్పుడు బీఆర్ ఎస్, బీజేపీ పార్టీలు ఎక్కడ ఉండేవి? అప్పట్లో మాతో రాలేదు, ఇప్పుడు రండి అంటున్నారని అంటూ ఆయన ఎద్దేవా చేశారు.

# సిజెఐ గవాయ్‌పై దాడి యత్నం కేసు

**న్యూఢిల్లీ, అక్టోబర్9ప్రజావినికిడి,** సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడికి పాల్పడిన న్యాయవాది రాకేశ్ కిశోర్‌పై సుప్రీంకోర్ట్ బార్ అసోసియేషన్ చర్యలు ప్రారంభించింది. రాకేశ్ సభ్యత్వాన్ని రద్దు చేసింది. దీంతోపాటు న్యాయస్థానం ప్రాంగణంలోకి కూడా ప్రవేశించకుండా ఆయన ఎంట్రీ కార్డును రద్దు చేసింది. తాజా ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది. సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై ఓ న్యాయవాది దాడి చేసిన ఘటన తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఇలాంటి అస్థిరమైన ప్రవర్తన కోర్టు అధికారికి పూర్తిగా తగదని, వృత్తిపరమైన నీతిని తీవ్రంగా ఉల్లంఘించడమేనని పేర్కొంది. సుప్రీంకోర్టు గౌరవాన్ని కూడా కాలరాయడమేనని తెలిపింది. న్యాయవాది రాకేశ్ కిశోర్ చేసిన దాడి స్వతంత్ర న్యాయవ్యవస్థపై.. పవిత్రమైన కోర్టు గది కార్యకలాపాలపై జరిగిన ప్రత్యక్ష దాడిగా అభివర్ణించింది. కాగా.. ఘటన నేపథ్యంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇప్పటికే రాకేశ్ కిశోర్ లాయర్ లైసెన్స్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇటీవల ఓ కేసు విచారణ సమయంలో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్‌పై లాయర్ కిశోర్ తన కాలి బూటుతో దాడికి యత్నించారు. భద్రతా సిబ్బంది అప్రమత్తమై దాన్ని అడ్డుకొని ఆయన్ను బయటకు తరలించారు. ఈ క్రమంలో ఆయన 'సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించేది లేదు' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీజేఐ స్పందిస్తూ.. ఇలాంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయలేవన్నారు. ఈ ఘటనను ప్రధాని మోదీతో సహా పలు రాజకీయ పార్టీల అగ్రనేతలు, న్యాయవాదుల సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.

# రాష్ట్రంలో భారీగా ఐఎఎస్‌ల బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా గురువారం ఆదేశాలు జారీ చేశారు. వీరిలో వివిధ సంస్థల డైరెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు బదిలీ అయిన వారిలో ఉన్నారు. వైద్యారోగ్య,కుటుంబ సంక్షేమ డైరెక్టర్‌గా కేవీఎన్ చంద్రశేఖర్‌బాబు ,వ్యవసాయశాఖ డైరెక్టర్: మనజీర్ జిలానీ సమూన్, ఏపీపీఎస్సీ సెక్రటరీ: పి.రవి శుభాష్, ఏపీఎస్‌పీడీసీఎస్ చైర్మన్ అండ్ ఎండీ: శివశంకర్ లోతేటి, ఏపీ పౌరసరఫరాల కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీ:ఎస్.ఢిల్లీరావు, ఇంటర్ విద్య డైరెక్టర్: పి.రంజిత్ బాషా, ఏపీ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీ: పి.అరుణ్‌బాబు, అడిషనల్ సీసీఎల్‌ఏ అండ్ సెక్రటరీ: జేవీ మురళి, అడిషనల్ సీసీఎల్‌ఏ అండ్ జాయింట్ సెక్రటరీగా టీఎస్ చేతన్, ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ వైస్ చైర్మన్,ఎండీ:బి.నవ్యఏపి ఎయిర్ పోర్టు డెవలెప్మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ ఎండి: సివి ప్రవీణ్ ఆదిత్య,ఇన్వర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్, ఎక్స్ అఫీషియో డిప్యూటీ సెక్రటరీ జనరల్ అడ్మినిస్టేషన్: కె ఎస్ విశ్వనాథ్,సివిల్ సప్లైస్ అండ్ ఎక్స్ అఫిషియో డిప్యూటీ సెక్రటరీ (వినియోగదారుల వ్యవహారాలు) : ఆర్ గోవిందరావు, ఏపి స్టేట్ కమిషన్ ఫర్ షెడ్యూల్ క్యాస్ట్ సెక్రటరీ: ఎస్ చిన్న రాముడు, ఏపి ట్రాన్స్ కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్: జి సూర్యసాయి ప్రవీణ్ చంద్, బాపట్ల జాయింట్ కలెక్టర్,అడిషనల్ డిస్టిక్ట్ మెజిస్టేట్: భావనా, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ: సి విష్ణు చేతన్,వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డిప్యూటీ సెక్రటరీ: ఎస్ఎస్ సోబికా,ఏపీ మేరిటైమ్ బోర్డు, సీఈవో, ఏపీ మ్యారిటైం బోర్డు ఇన్‌ఫ్రాస్టెక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పూర్తి అదనపు బాధ్యతలు: అభిషేక్ కుమార్,ర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్టిక్ట్ మెజిస్టేట్: నూరూల్ కోమర్,రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ : రాహూల్ మీనా,కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ర్, అడిషనల్ డిస్టిక్ట్ మెజిస్టేట్: అపూర్వ భరత్ శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్,అడిషనల్ డిస్ట్రిట్ మెజిస్టేట్ : మంత్రి మౌర్య భరద్వాజ్, హౌసింగ్ డిపార్టుమెంట్ డిప్యూటీ సెక్రటరీ : సహదిత్ వెంటక్ త్రివినాగ్,ఏపీ డైయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ, ఏపీ అమూల్ ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్: మురళీధర్ కొమ్మిశెట్టి (ఐఆర్ఎస్ అధికారి),ఏపీ లెథర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ వీసీ ఎండీ: ప్రసన్న వెంకటేష్.,యువజన సర్వీసులు,ఎండి ఏపి సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంఎ÷-లాయిమెంట్ ప్రమోషన్ కమిషనర్ భరణి (ఐఎఫ్ఎస్ అధికారి), అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్టిక్ట్ మేజిస్టేట్: తిరుమణి శ్రీపూజిత నియమితులయ్యారు.

# రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

## ● స్థానిక సంస్థల ఎన్నికల పక్రియను నిలిపివేత

**హైదరాబాద్,అక్టోబర్9ప్రజావినికిడి,** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల పక్రియను నిలిపేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ మేరకు సెప్టెంబర్ 29న విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ నిలిపివేస్తున్నట్లు పేర్కొంది. హై కోర్టు ఉత్తర్వుల మేరకు ఎన్నికల పక్రియ ఆపేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది.రాష్ట్రవ్యాప్తంగా జరుగనున్న ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలపై జారీ చేసిన గెజిట్‌ను నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పు మేరకు సెప్టెంబర్ 29న విడుదల చేసిన ఎన్నికల నోటిఫికేషన్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేసినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. హైకోర్టు ఆదేశాలు అందిన వెంటనే ఎన్నికల పక్రియను నిలిపివేస్తూ ఎన్నికల కమిషన్ గెజిట్ విడుదల చేసింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి వచ్చిన మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కూడా తాత్కాలికంగా రద్దు అయ్యింది. ఎన్నికల పక్రియను కొనసాగించాలా లేదా అన్నదానిపై హైకోర్టు తుది ఆదేశాల తర్వాతే నిర్ణయం తీసుకుంటామని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల వేళ ఊపందుకున్న రాజకీయ వాతావరణం కొంత శాంతించింది.

# ఆర్థికవృద్ధికి సహకరించాలి

**(మొదటి పేజి తరువాయి)**. అమెరికా తీసుకుంటున్న నిర్ణయాలు, అనుసరిస్తున్న విధానాలు సానుకూల దృక్పథంతో రెండు దేశాల మధ్య సంబంధాల ను మరింత పెంపొందించేలా ఉండాలని ఆకాంక్షించారు. ఇటీవల అమెరికా పెంచిన సుంకాలు, హెచ్1 బీ వీసాలపై విధించిన కఠిన నిబంధనలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి నిర్ణయాలు ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేయటంతో పాటు అస్థిరతకు, అపార్థానికి దారి తీస్తాయన్నారు. తెలంగాణకు వచ్చిన అమెరికా ప్రతినిధుల బృందంతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తన అభిప్రాయాలను పంచుకున్నారు. వారితో గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సీఎం సమావేశమయ్యారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైజింగ్ భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. పాలకులు మారితే విధానాలు మార్చుకోవాల్సిన అవసరం లేదనీ, రాష్ట్ర అభివృద్ధి విషయంలో ఉత్తమమైన విధానాలను ప్రభుత్వం ఇప్పటికీ కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఇప్పటికే ఐటీ, ఫార్మా రంగాల పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్ ప్రపంచ నగరంగా అందరినీ ఆకర్షిస్తోందనీ, దేశ విదేశాల నుంచి పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఇక్కడికి వస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ ఇప్పుడు న్యూయార్క్, టోక్యో, దక్షిణ కొరియాతో పోటీ పడుతోందనీ, ఇక్కడ మౌలిక సదుపాయాలు, తయారీ సామర్థ్యాలను మెరుగుపరచడంలో ప్రపంచ ప్రమాణాలకు సవాలుగా ఉందని ఆయన అన్నారు. జీఎస్డీపీ, తలసరి ఆదాయంలో తెలంగాణ అనూహ్య పురోగతి సాధించిందనీ, 2034 నాటికి ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతామని చెప్పారు.2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి సాధించాలనేది ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ముఖ్యమంత్రి వారికి తెలిపారు. హైదరాబాద్‌లో గేమ్ ఛేంజర్ ప్రాజెక్టులు చేపడుతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీతో పాటు రీజినల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైల్, మాన్యుఫాక్చర్ జోన్లు అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. డ్రై పోర్ట్ ఏర్పాటు చేసి పొరుగున ఉన్న ఏపీలో మచిలీపట్నం పోర్ట్ వరకు 12 లేన్ గ్రీన్ ఫీల్డ్ హైవే, రైల్ కనెక్టివిటీ ఉండేలా రవాణా సదుపాయాలు విస్తరిస్తున్నట్టు చెప్పారు. హైదరాబాద్ నుంచి చెన్నై వరకు, హైదరాబాద్ నుంచి బెంగుళూరుకు బుల్లెట్ ట్రైన్ ఏర్పాటు చేసే ప్రతిపాదనలున్నాయన్నారు. హైదరాబాద్‌లో మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు చేపట్టామనీ, సిటీలో ఇప్పుడున్న మెట్రో రైలును అన్ని ప్రాంతాలకు విస్తరిస్తున్నట్టు చెప్పారు. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడానికి కొత్త మార్గాలను తెరుస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శుక్రవారం10 అక్టోబర్ 2025

## ముంపు కాలనీలకు శాశ్వత పరిష్కారం కోసం

# భారీ స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మించాలి..

**ఈటల రాజేందర్ తో కలిసి ముంపు కాలనీలో పర్యటించిన: కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి..**





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ లోని ముంపు కాలనీలకు శాశ్వత పరిష్కారం చేయాలని బి.ఎన్.రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ దృష్టికి తీసుకురావడంతో గురువారం రోజు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ముంపు కాలనీలలో పర్యటించడం జరిగింది.కురిసిన భారీ వర్షాలతో వినూత్న కాలనీ,గాంధీ నగర్ సౌత్,అఖిలాండేశ్వరి కాలనీ,స్నేహమయి నగర్ కాలనీ,పివిఆర్ కాలనీ తదితర పరిసర కాలనీలో ముంపుకు గురైన నేపథ్యంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అలాగే రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి కి సమస్యను వివరించి ముంపు సమస్య ప్రాంతంలో తిప్పి చూపించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,అడవి ప్రాంతం నుంచి భారీ వరద రావడంతో అడ్డుగా ఉన్న కట్ట తెగి వినూత్న కాలనీకుండా వరద నీరు ప్రవేశించింది అన్నారు. తద్వారా వినూత్న నగర్ గాంధీనగర్ సౌత్ అఖిలాండేశ్వరి కాలనీ స్నేహమే నగర్ పివిఆర్ కాలనీ పద్మావతి కాలనీలు నీట మునిగేయన్నారు. దీనికి శాశ్వత పరిష్కారం కోసం భారీ స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణం చెయ్యడం ద్వారా వరదను అరికట్టవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ ముంపుకు గురైన కాలనీలలో పర్యటించి కాలనీ వాసులతో సమస్యను అడిగి తెలుసుకోవడం జరిగింది సంబంధించిన జలమండలి, జిహెచ్ఎంసి, ఇరిగేషన్,హైడ్రా అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా సమస్య శాశ్వత పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.

అనంతరం హరిహరపురం కాప్రాయి చెరువు పరిశీలించడం జరిగింది అదేవిధంగా శివారు ప్రాంతంలో పర్యటించి రోడ్లు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నిర్మించుకునే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు,జలమండలి జి.ఎం మహేందర్, ఇంజనీరింగ్ విభాగం ఈఈ రమేష్ బాబు,డిఈ దామోదర్ రావు,ఇరిగేషన్ డి ఈ శుక్లజ,జలమండలి డీజీఎం రాజగోపాల్, ఏ ఈ సతీష్,ఇంజనీరింగ్ ఏఈ కార్తీక్, జలమండలి మేనేజర్ భవ్య కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు, నాయకులు, తదితరులు ఉన్నారు.

# ఉద్యోగుల సమస్యల కోసం పోరాడుదాం




**ప్రజావినికిడి, (నాంపల్లి):** తెలంగాణ ఎన్జీవో రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశాన్ని కన్వీనర్ ఎస్.ఏం. హుస్సేనీ ముజీభ్,
కో కన్వీనర్ కస్తూరి వెంకట్ ల ఆధ్వర్యంలో జరుగగా జిల్లా కార్య వర్గ సభ్యులు,వివిధ యూనిట్ ల నాయకులు పాల్గొన్న సమావేశంలో కేంద్ర సంఘ కోశాధికారి సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు పర్వతాలు,ఈశ్వర్, మాజీ అధ్యక్షులు ఆర్.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్న సమావేశంలో ముజీభ్ మాట్లాడుతూ,ఉద్యోగుల పెండింగ్ సమస్యల సాధన కోసం టీఎన్జీవో సంఘం అనునిత్యం పోరాడుతుందని అందుకు ప్రతి సభ్యుడు సంఘ పిలుపుమేరకు పాల్గొనాలని అన్నారు. రంగ రెడ్డి జిల్లా ఉద్యోగుల సమస్యలు ప్రధానంగా రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఉద్యోగుల హెచ్ఆర్ఏ 24%, పెండింగ్ డీఏల సాధన,పెండింగ్ బిల్లుల మంజూరు హెల్త్ కార్డు ల మంజూరు,సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయడం, నూతన వేతన సవరణ తదితర పెండింగ్ సమస్యల సాధన కోసం ప్రభుత్వంతో ఒక వైపు చర్చలు జరుపుతూనే, పోరాటాలకు సిద్ధం కావడంలో వెనకంజ వేయవద్దని పిలిపు నిచ్చారు.త్వరలో టీఎన్జీవో రంగారెడ్డి జిల్లాకు రెగ్యులర్గా ఎన్నికలు జరపడం కోసం విరివిగా సభ్యత్వ నమోదు కార్యక్రమాలను నిర్వహించాలని తద్వారా తాలూకా స్తాయి నుండి జిల్లా స్థాయి వరకు ఎన్నికలు నిర్వహించుకుందామని కో కన్వీనర్ కస్తూరి వెంకట్ తెలియజేశారు. ఈకార్యక్రమంలో అన్ని తాలూకాల అధ్యక్ష కార్యదర్శులు, తాత్కాలిక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడింది..

## మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్..

**షాద్ నగర్ మున్సిపాలిటీ ఫరూఖ్ నగర్ లో ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేసిన బీఆర్ఎస్ నేతలు..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి బాకీ పడిందని మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వ బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా షాద్ నగర్ మున్సిపాలిటీ ఫరూఖ్ నగర్ లో స్వయంగా ప్రజలతో మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? లేదా?అనే
విషయాలను క్షేత్రస్థాయిలో తెలుసుకున్న అనంతరం మాట్లాడారు.వంద రోజుల్లో గ్యారంటీలను అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటను మర్చిపోయిందని విమర్శించారు.ఉచిత బస్సు మినహా ఏ పథకం కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయారని, పేద ప్రజలందరూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు.సాధారణ కుటుంబానికి సైతం కాంగ్రెస్ ప్రభుత్వం వేల రూపాయలు బాకీ పడిందని,కాంగ్రెస్ చేతిలో మోసపోయామని పేద ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వివరించారు.ఇందులో భాగంగానే 4000 పింఛన్లు,రాయితీ సిలిండర్లు,గృహా జ్యోతి విద్యుత్తు,రైతు కూలీలకు 12,000, మహిళలకు 2500, విద్యార్థులు విద్యార్థినీలకు స్కూటీలు,రైతు భరోసా నిధులు,రైతు రుణమాఫీ,బతుకమ్మ చీరల పంపిణీ వంటి ఎన్నో పథకాలు అమలు చేయడం లేదని ప్రజలు బహిరంగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం పై దుమ్మెత్తి పోస్తున్నారని చెప్పారు.అంజయ్య యాదవ్ ముందే పలువురు మహిళలు, వృద్ధులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ తిట్ల దండకాన్ని వల్లించారు. మోసపోయి ఓటు వేశామని,మరోసారి ఓట్ల కోసం వస్తే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతామని బహిరంగంగానే మహిళలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెబితే ఉన్న ఇల్లును కులాకొట్టుకున్నామని, ఇప్పుడు ఎవరు పట్టించుకోవడంలేదని ఓ మహిళా వాపోయింది.గృహ జ్యోతి ద్వారా జీరో బిల్లు రావడం లేదని, మా కుటుంబం అత్యంత పేదరికంలో ఉందని ఓ వృద్ధురాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది.పండుగ పూట ఒక్క బతుకమ్మ చీర కూడా ఇవ్వలేదని, కేసీఆర్ ఉన్నప్పుడు నాలుగైదు రోజుల ముందే ఇంటింటికి చీరలు ఇచ్చిండని గుర్తు చేశారు.మా కూతురు పెళ్లి అయి ఆరు నెలలు గడిచిన ఇప్పటికీ తులం బంగారం ఊసే లేదని, మాకు బంగారం ఇస్తాడని నమ్మకమే లేదని ఓ మహిళ వాపోయింది.ఇలా అడుగడుగునా ప్రజలందరూ కాంగ్రెస్ ప్రభుత్వం పై దుమ్మెత్తి పోశారు.ప్రజల ఆవేదనను గ్రహించిన అంజయ్య యాదవ్ ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్,సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి,కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నటరాజ్,మండల అధ్యక్షులు నటరాజ్,మాజీ కౌన్సిలర్లు పిల్లి శారద శేఖర్,యుగంధర్,వెంకట్రాంరెడ్డి,కౌసల్య శంకర్,చిన్న యాదగిరి,నాయకులు దేవేందర్ యాదవ్, కోస్గి శ్రీను,రవి యాదవ్,గోపాల్ గౌడ్,నందిగామ శ్రీను,భిక్షపతి,బిలాల్, రాంచందర్,గుండు అశోక్, శివ,సాధక్,మహామూద్,నార్ల శ్రీనివాస్,సంజు నాయక్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాన్సిరాం వర్ధంతి వేడుకలు..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** బహుజన సమాజ్ పార్టీ ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు వేముగంటి సంపత్ ఆధ్వర్యంలో మాన్యవర్ కాన్సిరాం వర్ధంతి నివాళులు ఎల్బీనగర్ మహనీయుల విగ్రహాల వద్ద నిర్వహించడం జరిగింది.బాబాసాహెబ్ అంబేద్కర్ వారసుడు, భారతదేశ రాజకీయాల్లో పెను సంచలనాలు సృష్టించి, మనువాదుల కోటపై మహారాణిని నిలబెట్టి బిక్కుబిక్కుమంటూ బతుకుతున్న బహుజనుల చేతులతో భారత రాజకీయ తలరాతను మార్చిన మహెూన్నతుడు. బాంసేఫ్,డిఎస్ 4, బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు దాదాసాహెబ్ మాన్యవర్ కాన్సిరాం వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘనమైన నివాళులు అర్పించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గుండెల ధర్మేందర్,కాటేపాక రమేష్,రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ బండారి రవికుమార్,ఎల్బీనగర్ అసెంబ్లీ ఇన్చార్జిలు గువ్వల సాయిరామకృష్ణ ముదిరాజ్ మంత్రి జగన్,జనరల్ సెక్రెటరీ జెమిని శ్రీనివాస్ కురుమ కార్యదర్శి కుమార్,సీనియర్ నాయకులు జల్లేపల్లి శశికుమార్,నల్ల నాగరాజు,ఎండి సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన బస్సు చార్జీలు తగ్గించాలని బస్ భవన్ కు బయలుదేరిన నేతలు అరెస్ట్..







**ప్రజావినికిడి,(హైదరాబాద్):** పెంచిన బస్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ 'చలో బస్ భవన్' కార్యక్రమానికి ఆర్టీసీ బస్సులో బయలుదేరిన మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ఎమ్మెల్సీ సురభి వాణీదేవీ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి తదితరులను అంబర్పేట వద్ద పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారు.పెంచిన చార్జీలు తగ్గించే వరకు మా పోరాటం ఆగదని సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.బస్ భవన్ కు బయలుదేరిన మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి,ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి శాసన మండలి సభ్యురాలు సురభి వాణీ దేవి మార్గమధ్యలో అరెస్ట్ చేసిన పోలీసులు..అనంతరం అంబర్ పేట దగ్గర విడుదల చేయగా అనంతరం వారు బస్ భవన్ దగ్గరకు వెళ్లడం జరిగింది.

# బీసీలు ఇప్పటికైనా మేల్కోనాలి..

**బీసీలకు దక్కే వాటాను ఆపటానికి రెడ్డిలు కాసుకుని కూర్చున్నారు..**

**జనరల్ సీట్లలో రెడ్డిలను ఓడగోట్టటానికి బీసీలు సిద్ధం కావాలి..**

**బీసీ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి జయ శ్రీకాంత్..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ఓబీసీ సమాజమా ఇంకెన్నాళ్లు ఈ బానిసత్వం ఇంకెన్నాళ్లు మనం అగ్రవర్ణాల చేతిలో కీలుబొమ్మలుగా ఉండిపోదాం ఈరోజు బీసీలకు 42% స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించాలని చెప్పేసి ఒక పార్టీ ముందుకొచ్చి కొట్లాడుతుంటే అగ్రవర్ణాలు దీనిని ఎలాగైనా ఆపాలని కుట్ర పని కోర్టులో పిటిషన్ వేయటం జరిగింది. వాదోపవాదోల తర్వాత ఈరోజు నాలుగు వారాలు వాయిదాతో ఎలక్షన్ ను నిలిపివేయడం జరిగింది.మనకు వచ్చేటటువంటి వాటా కోసం ఎలాగో ఎమ్మెల్యే ఎంపీ సీట్లలో మనకు ఎలాంటి రిజర్వేషన్ లేనప్పటికీ స్థానిక సంస్థలోనైనా 42% రిజర్వేషన్ తోటి బీసీ వర్గాలు రాజకీయంగా ముందుకు వస్తారేమో అని అభిప్రాయపడ్డాం కానీ స్థానిక సంస్థల్లో కూడా మనకు అవకాశం దక్కటం జీర్ణించుకోలేని అగ్రవర్ణాలు వాటిని కూడా నిలిపివేయడం కోసం ఎన్నో కుట్రలు చేశాయి మనం చూసాం ఇప్పటికీ ఒరిగిందేమీ లేదు ఇప్పటికైనా బీసీ సమాజం జనరల్ సీట్లలో నిలబడేటటువంటి అగ్రవర్ణాలను చిత్తుచిత్తుగా ఓడించే బాధ్యత బీసీ సమాజాన్ని హెచ్చరిస్తున్నాం అని అన్నారు.

# బిఆర్ఎస్, బిజెపిల ద్రోహం

## చట్టం చేకుండా అడ్డుకున్న రెండు పార్టీలు

## మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు



హైదరాబాద్, **అక్టోబర్9ప్రజావినికిడి:** రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9తో పాటు స్థానిక ఎన్నికల నోటిఫికేషన్పై హైకోర్టు స్టే విధించించడంపై కాంగ్రెస్ నేతలు స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఎవరు చేయలేని సాహసం చేసిందని వ్యవసాయ శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బిసి బిల్లును అడ్డుకున్నదే బిజెపి అన్నారు. బిజెపిని నిలదీయమాల్సిన అసవరం ఉందన్నారు. ఇంటింటికి తిరిగి కులగణనం చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల రూపొందించామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ - బీజేపీ ఒక్కటై బీసీలకు న్యాయం జరగకుండా అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం 42 శాతం బీసీల రిజర్వేషన్ కు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. బీసీలకు న్యాయం జరగాలనిఅభిప్రాయపడ్డారు. బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఒక్కటై బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ చిత్తశుద్ధితో చట్టం చేసిందన్నారు. అడ్డుకున్నదే బిజెపి అన్నారు.

# నకిలీ జీఓతో సర్కార్ ఫెయిల్యూర్

## 42% బీసీ రిజర్వేషన్లపై రేవంత్ డ్రామా బట్టబయలు

## ప్రభుత్వ చేతగాని తనం వల్ల అయోమయంలో బీసీలు

## బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి ఆగ్రహం



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించుటలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని హైకోర్టు స్టే విధించడం ద్వారా మరోసారి నిరూపితం అయిందని బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం రోజు కొందుర్గు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదరాబాదరాగా చెల్లని జీవో తెచ్చి తామేదో బీసీ సామాజికవర్గాన్ని ఉద్ధరిస్తున్నట్టు షో చేసి చట్టం ముందు బోర్లా పడిందని అన్నారు. తెలంగాణ సమాజం ఎలక్షన్లు జరగవని ముందే ఊహించిందని,ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ నకిలీ జీవో ద్వారా ఎలక్షన్ నిర్వహిస్తామని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం ఇప్పటికే రెండు సంవత్సరాల కాలనీ వృధా చేసిందని,తక్షణమే బీసీ సమాజానికి క్షమాపణలు చెప్పాలని అన్నారు. డ్రామాలు ఆపి ఎలా ముందుకు వెళితే ఎలక్షన్లు జరుగుతాయనేది ఆలోచన చేయాలని,రిజర్వేషన్ల పేరుతో బీసీలకు అన్యాయం చేయాలని చూస్తే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదని,ప్రజా కోర్టులో శిక్ష తప్పదని స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం కాక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బోయ శంకర్,బీజేవైఎం నాయకులు బోయ అశోక్,నాయకులు యాదయ్య, శేఖర్,మహేష్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి అర్వింద్ వ్యాఖ్యలపై బొంతు స్పందన

## తాను బిజెపితో టచ్‌లో లేనని స్పష్టీకరణ



హైదరాబాద్,**అక్టోబర్9ప్రజావినికిడి:**
బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అభ్యర్థిగా.. కాంగ్రెస్ నేత బొంతు రామ్మోహన్‌ను ప్రతిపాదించిన విషయం తెలిసిందే. ఈ విషయం తాజాగా.. బొంతు రామ్మోహన్ స్పందించారు. ఎంపీ అర్వింద్ మాటాలను ఆయన ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీజేపీ నుంచి పోటీ చేస్తానన్న ప్రచారం అవాస్తవమని తేల్చిచెప్పారు. బీజేపీలో అంతర్గత చర్చకు, తనకు ఎలాంటి సంబంధం లేదని కుండ బద్దలు కొట్టారు. తాను కాంగ్రెస్‌లోనే ఉన్నాను.. ఉంటాను అని బొంతు రామ్మోహన్ స్పష్టం చేశారు. అయితే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ నేత బొంతు రామ్మోహన్ పేరును ఎంపీ ధర్మపురి అర్వింద్ బీజేపీ అభ్యర్థిగా ప్రతిపాదించారు. బొంతు రామ్మోహన్‌ను పార్టీలోకి తీసుకుని జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలని.. బీజేపీ చీఫ్ రామచందర్ రావును ఆయన కోరారు. రామ్మోహన్‌కు ఎబివిపి బ్యాక్‌గ్రౌండ్ ఉందని ఎంపీ అర్వింద్ తెలిపారు. ఈ నేపథ్యంలో స్పందించిన రామ్మోహన్ అదంతా ప్రచారమని తేల్చి చెప్పారు. తాను కాంగ్రెస్ పార్టీని వీడేది లేదని స్పష్టం చేశారు.ద

# హైదరాబాద్‌లో ఈగిల్ టీమ్ దాడులు

## భారీ మొత్తంలో మాదకద్రవ్యాల పట్టివేత

హైదరాబాద్,**అక్టోబర్9ప్రజావినికిడి:**హైదరాబాద్ నగరంలో పోలీసులు భారీ మొత్తంలో మాదకద్రవ్యాలను పట్టుకున్నారు. జీడిమెట్లలో 220 కిలోల ఎఫిడ్రిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో రూ.72 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. దేశీయంగా రూ.10 కోట్లు ఉంటుందన్నారు. నగరంలోని ఓ రసాయన పరిశ్రమలో తయారు చేసినట్లు గుర్తించారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేశారు. మరొకరు పరారీలో ఉన్నారని పోలీసులు వెల్లడించారు. ఈ మాదకద్రవ్యాల తయారీలో ప్రధాన నిందితుడిగా శివరామకృష్ణ ఉన్నట్లు గుర్తించారు. డ్రగ్ తయారీకి వాడిన ఫార్ములాను సైతం స్వాధీనం చేసుకున్నారు. ఈగిల్ టీమ్ దాడిలో ఈ ఘటన వెలుగు చూసింది

# స్టే రావడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం

## మైండ్ అప్లై చేయని నేతలు: రామ్‌చందర్ రావు



హైదరాబాద్,**అక్టోబర్9ప్రజావినికిడి:**
బీసీ రిజర్వేషన్లపై స్టే రావడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామ్‌చందర్ రావు ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్‌లకు బీజేపీ మద్దతు పలుకుతోందని స్పష్టం చేశారు. బీసీల అంశాని కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటోందని విమర్శించారు. గవర్నర్‌కి పంపిన తర్వాత బిల్లు కోసం 3 నెలల సమయం ఉంది.. ఎందుకు తొందర పడుతునారని సూచించారు. బిల్లు ఆమోదానికి 3 నెలల సమయం ఉండగా ఎందుకు బిల్లు తెచ్చారో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాల్సిన అవసరం ఉందని రామ్‌చందర్ రావు నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదు కాబట్టే.. ఇలాంటి పరిస్థితి వచ్చిందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటుందని మాట్లాడుతారు తప్ప.. కనీసం రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ నేతలు మైండ్ అప్లై చేశారా.. అని ఎద్దేవా చేశారు. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ఇచ్చిన బాధ్యత మీది. ఆర్డినెన్సు తెచ్చింది మీరు.. బిల్లు తెచ్చింది మీరు.. కానీ బీజేపీనీ అంటునారని రామ్‌చందర్ మండిపడ్డారు. మీరిచ్చిన హామీని మీరు అమలు చేయకుండా బిజెపిపై విమర్శలు ఎలా చేస్తారని అన్నారు.

# ఓట్ చోరీపై తెలంగాణ కాంగ్రెస్ కదం.

## ఊరూరా సంతకాల సేకరణ యుద్ధం..





**ప్రజావినికిడి,(మహేశ్వరం):**
ప్రతి గ్రామ గ్రామాన ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ..దేప భాస్కర్ రెడ్డితెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఏఐసిసి శ్రీమతి మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ లోని ఓట్ చోరికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి,గట్ల రవీంద్ర ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మన్ సురేష్,దుబ్బాక శేఖర్,రాజు నాయక్, పగడాల ఎల్లయ్య,అక్బర్, కళ్యాణ్,సమద్, పటేల్,డాక్యార నాయక్,పెద్దవూర సైదులు,నబీ,అశోక్, సలీం,రఫీ,విజయ్, రేణుక,మాధవి, అరుణ,రమ,లావణ్య,మంజుల,ఈశ్వరి,రజిత,కవిత,సంతోషి డివిజన్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ఎస్ యుఐ నాయకులు మహిళ నాయకురాలు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ -1 నియామకాల్లో అవకతవకలపై రౌండ్ టేబుల్ సమావేశం..







**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
గ్రూప్-1 విషయంలో ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు చాలా కార్యక్రమాలు చేయనున్నాం. 15 తారీఖున డివిజన్ బెంచ్ తీర్పుపై విద్యార్థుల భవిష్యత్ ఆధారపడి ఉంది.అందుకే 15 వరకు కార్యక్రమాలు తీసుకుందామని నిర్ణయించాం.నిన్న విద్యార్థి అమరవీరులకు నివాళులు అర్పించి వారి సాక్షిగా పోరాటం ప్రారంభించాం.ప్రభుత్వం చేసిన తప్పులను ఎత్తిచూపేందుకే రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశాం.గ్రూప్ -1 విషయంలో నోటిఫికేషన్ నాటి నుంచి రిజల్ట్స్ వరకు అడుగడుగునా తప్పులు జరిగాయి.ఆ తప్పులను నేను మండలిలో కూడా ఎత్తి చూపాను.అయినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది.ఈ తప్పులను ఎండగట్టాల్సిన అవసరముంది.ప్రభుత్వం చేసిన తప్పులను ఎండగట్టటంలో మీడియా,సోషల్ మీడియా చాలా సహకరిస్తోంది.వారి ఒత్తిడి కారణంగానైనా ప్రభుత్వం కొంచెమైనా బుద్ధి తెచ్చుకోవాలి.ఇప్పుడుఇచ్చినటువంటి ఉద్యోగాలు రద్దు చేసి..మళ్లీ రీ ఎగ్జామ్ పెడుతుందని భావిస్తున్నా..రౌండ్ టేబుల్ సమావేశం చేసిన తీర్మానాన్ని గవర్నర్ కు సీఎంకు పంపిద్దాం.తెలంగాణవిద్యార్థులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదు.విద్యార్థులకు జాగృతి భరోసా ఉంటుందని హామీ ఇస్తున్నాను అని ఆమె అన్నారు

# గెరిల్లా పోరాట యోధుడు ఎర్నెస్టో చేగువేరా

**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**
గెరిల్లా పోరాట యోధుడు,ధైర్యశాలి, మూర్తీభవించిన మానవత్వం వంటి విలువలు కలిగిన మహనీయుడు ఎర్నెస్టో చేగువేరా అని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర అన్నారు.చేగువేరా 58వ వర్ధంతిని ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని సత్య నారాయణ రెడ్డి భవన్ లో చేగువేరా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి ఆర్. బాలకృష్ణ,నెర్లకంటి శ్రీకాంత్ మాట్లాడుతూ, క్యూబాలో జన్మించిన చేగువేరా కేవలం తన దేశానికే కాక అనేక దేశాలలో పర్యటించి పెట్టుబడిదారీ వ్యవస్థపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన గొప్ప యోధుడని ఉద్ఘాటించారు.వంద పండ్లను ఒక్కడే దాచుకోవడం క్యాపిటలిజం.. ఉన్నదాంట్లో అందరూ పంచుకోవడం కమ్యూనిజం అని చెప్పిన చేగువేరా మాటలు ప్రజా ఆకాంక్షలకు అద్దం పడుతుందని అన్నారు.చేగువేరా అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించాడన్నారు. విప్లవం అనేది పక్వానికొచ్చినప్పుడు కిందపడే ఆపిల్ పండుకాదని-మనమే దాన్ని పోరాడి సాధించుకోవాలన్న చేగువేరా




మాటలు నేటి ప్రపంచానికి పోరాట పటిమను చూపుతుందని తెలిపారు.
ముఖ్యంగా స్థానిక ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసి, వారిని విప్లవోద్యమం వైపు మళ్ళించకుండా విప్లవాన్ని విజయవంతం చేయడం అసాధ్యమని అనేక సందర్భాల్లో చెప్పారన్నారు. రైతాంగం,కార్మిక వర్గం అనే రెండు పట్టాలమీద విప్లవమనే రైలు ప్రయాణం చేయాల్సి ఉంటుందని, తడిమట్టి ముద్ద, మార్క్సిజం మౌళిక భావనలు రెండూ ఒక్కటే అన్నారు. కుమ్మరి కళాకారుని చేతుల్లో ఆ చక్రం మీద మనిషి అవసరం కోసం వివిధ ఆకృతుల్ని రూపొందించినట్లుగా ఆయా సమాజాల భౌతిక పరిస్థితుల్ని బట్టి మార్క్సిజాన్ని అన్వయించుకోవచ్చన్నారు.ఎన్ని రాజకీయ అభిప్రాయాలున్నా, సైద్ధాంతిక విభేదాలున్నా అంతిమంగా ప్రజల విముక్తే విప్లవకారుడి ధ్యేయం కావాలన్నారు.
క్యూబా దేశంలో విద్య, వైద్యం ఉచితమని,ఈ దేశాన్ని ఆదర్శంగా తీసుకుంటే ప్రపంచ దేశాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు.చేగువేరా తాను జీవితాంతం
ఏసామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాడాడో అదే అతన్ని ఫ్యాషన్ ఐకాన్ గా మార్చేసి,ఆయన పేరు మీద నేటికీ వందల కోట్ల వ్యాపారం చేయడం విషాదకరమన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు కాంపల్లి కళ్యాణ్,అరుణ్, సుశాంత్,ప్రతిమ, రమ్య,శాంతి, ఫాతిమా, ప్రదీప్,నదీమ్, ప్రభాకర్,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మోసపూరిత విధానాలు

## బిసి రిజర్వేషన్లపై కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్**అక్టోబర్9ప్రజావినికిడి:** తెలంగాణ రాష్ట్రంలోని బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత విధానాలను ప్రదర్శించిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కేటీఆర్ ఇటీవల ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆయన పేర్కొన్నారు, ఇన్నాళ్లపాటు అడ్డగోలు విధానాలతో 42 శాతం హామీను నిర్ధారించకుండా నిలిపి, రేవంత్ రెడ్డి బీసీలను దారుణంగా మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.కేటీఆర్ ప్రకారం, కాంగ్రెస్ పార్టీ న్యాయస్థానంలో నిలబడని జీఓ ద్వారా బీసీలకు హామీ ఇచ్చినట్లు మభ్యపెట్టింది. కేంద్ర ప్రభుత్వంలో బీజేపీ కూడా వెన్నుపోటు పొడిచిన నేపథ్యంలో, ఎన్నికల సమీపంలో బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ మోసంని హైకోర్టు ఆపింది.




కేటీఆర్ చెప్పారు, కాంగ్రెస్ పార్టీ తనపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతను ఎదుర్కోలేక, ఎన్నికల వాయిదా కోసం బీసీ రిజర్వేషన్ల అంశాన్ని రాజకీయ ప్రయోజనానికి వాడుకుంది. ఈ విధానం ద్వారా బీసీ లకు చెల్లించాల్సిన హక్కులు దుర్వినియోగం అయ్యాయని ఆయన దృష్టి సారించారు. కనీసం ప్రజా వ్యతిరేకత ఎదుర్కోవలసిన పరిస్థితిని సృష్టించిన కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేసిన గుణపాఠాన్ని తప్పనిసరిగా ఎదుర్కోవాల్సి ఉంటుంది అని కేటీఆర్ హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో బీసీ రిజర్వేషన్ల చర్చను మళ్లీ చురకగా వేశాయి, ఎన్నికల ముంగిట కాంగ్రెస్ పార్టీ పద్ధతులు , బీసీ సమూహాలపై గుండెపోటును రేకెత్తిస్తున్నాయి.

# పెద్దపెద్ద ప్రాజెక్టుల వల్ల పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుంది..

## జాతీయ సదస్సులో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డి..

విశ్వవిద్యాలయాలు అంటే కేవలం విద్యనే కాదు సమాజానికి కూడా కొంత మేలు అందించాలి

తమిళ నాడు సెంట్రల్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణన్..




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీలో రెండు రోజులు జరిగే జాతీయ సదస్సులో షాద్ నగర్ వాసి శంషాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ సామ రవీందర్ రెడ్డి తన యొక్క పరిశోధన పత్రాన్ని సమర్పించారు.ఈ జాతీయ వేదికపై మాట్లాడుతూ,పెద్ద పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టుల వల్ల కొన్ని వేల ఎకరాలు సమకూర్చాల్సిన అవసరం ఉంటుంది అందులో అటవీ ప్రాంత భూమిని కూడా సేకరించాల్సి వస్తున్న%శీ%దున అటవీ విస్తీర్ణం కూడా తగ్గిపోయే అవకాశం ఉంది దానివల్ల వాతావరణం దెబ్బతిని వ్యక్తుల,జంతువుల యొక్క జీవన పరిస్థితులు మారిపోయే అవకాశం ఉంటుంది అని తెలిపారు అలాగే ఈ పర్యావరణ,ధ్వంసం వల్ల కాలుష్యం ఏర్పడి పంటలు దెబ్బతిని ఆహార కొరతేర్పడి రవయొల్బణం విజృంభిస్తుందని దానివల్ల పేద మధ్యతరగతి వ్యక్తుల యొక్క జీవన వ్యయం బాగా పెరిగిపోతుందని ఫలితంగా ఇంకా పేదరికం పెరుగుతుందని చెప్పడం జరిగింది.ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో ఉండే సహజంగా లభించే పండ్లు కూడా లభించలేక పేద వ్యక్తులు కనీసం పొందే పోషకాలు వారికి అందలేకపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే నాణ్యమైన నూనెలు ఇచ్చేటువంటి పంటలు బాగా తగ్గిపోయాయి నిత్యావసర వస్తువుల ధరలు పెరగడానికి కారణం కూడా ఈ పర్యావరణ అసమతౌల్యం అని వేదికపై వివరించారు.పర్యావరణ ప్రభావములు తట్టుకోవాలంటే అవకాశం ఉన్నచోట ఫోర్ వాటర్ కాన్సెప్టును ప్రవేశపెట్టాలని రైన్ వాటర్ ను,సర్ఫేస్ వాటర్ ను,గ్రౌండ్ వాటర్ ను సాయిల్ మాచర్ ను సంపూర్ణంగా వాడుకుంటే ఈ కరువు కాటకాలనుంచి వాతావరణ కాలుష్యాల నుంచి బయటపడవచ్చు అని వివరించారు.దీనికి రాజస్థాన్ రాష్ట్రాన్ని ఉదాహరణగా పేర్కొన్నారు అలాగే తెలంగాణలో కూడా జహీరాబాద్ లోని గొట్టిగారిపల్లి విలేజ్ లో ఈ ఫోర్ వాటర్ కాన్సెప్టును ప్రవేశపెట్టి కరువు కాలంలో కూడా మూడు పంటలు సమృద్ధిగా పండిస్తున్నారు దీనివల్ల కాలుష్యాల బారిన పడకుండా,పర్యావరణ సమతుల్యం పొంది జీవన విధానంలో ఇబ్బందులు రాకుండా ఉంటాయని తెలిపారు.ఈ జాతీయ సదస్సులో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వివిధ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు వారి వారి పరిశోధనలను వివరించారు.

# హజరత్ ఖాజా బందేనవాజ్ దర్గా సందర్శన

**గుల్బర్గా పర్యటనలో షాద్ నగర్ జర్నలిస్ట్ కేపీ తదితర మిత్ర బృందం..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
కర్ణాటకలోని గుల్బర్గా హజరత్ ఖాజా బందేనవాజ్ దర్గాను షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు ఎండి ఖాజాపాషా కేపీ, సీనియర్ నాయకులు రషీద్ భాయ్,మాజీ జర్నలిస్ట్ అక్రమ్, కొత్తపేట ఉస్మాన్ తదితరులు సందర్శించుకున్నారు. గుల్బర్గా అత్యంత పవిత్రమైన దర్గాలో హజరత్ ఖాజా బందేనవాజ్ తదితర దర్గా షరీఫ్ లను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అందరూ బాగుండాలి.. లోకం సుభిక్షంగా ఉండాలి అని హజరత్ ఖాజా బందేనవాజ్ ను వేడుకున్నట్లు తెలిపారు.

# సికింద్రాబాద్ సర్కిల్లో అక్రమ నిర్మాణం సీజ్..




**ప్రజావినికిడి,(సీతాఫలమండి):**
సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ పరిధిలో అక్రమ నిర్మాణాలు చేస్తే వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జోనల్ కమిషనర్ రవి కిరణ్ హెచ్చరించారు. అక్రమ నిర్మాణాలు ఎక్కడ కనిపించిన వెంటనే సీజ్ చేయాలని ఏసీపి లకు ఆదేశాలు జారీ చేశారు. జిహెచ్ఎంసి నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.సర్కిల్ పరిధిలో రోజురోజుకు జోరుగా పెరుగుతున్న అక్రమ నిర్మాణాలపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలా అక్రమ నిర్మాణాలు చేసుకుంటూ పోతే భవిష్యత్తులో పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు.అయితే సీతాఫలమండి,బౌద్ధ నగర్ డివిజన్ పరిధిలో అక్రమ అపార్ట్మెంట్లు జోరుగా వెలుస్తున్నాయి. ఎస్సార్వోలు లక్షల్లో లంచాలు తీసుకొని ఈ అక్రమ అంతస్తులకు రిజిస్ట్రేషన్లు చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. బౌద్ధనగర్ డివిజన్ లో ఇంటి నెంబర్ 12%-11-%1149, రెండు అంతస్తులకు అనుమతి తీసుకొని 5 అంతస్తుల అక్రమ నిర్మాణంను చేశారని వచ్చిన ఫిర్యాదులపై అధికారులు స్పందించిసీజ్ చేశారు. ఇలాంటి అక్రమ నిర్మాణాలను,సీజింగ్ చేసిన భవనాలను ప్రజలు ఎవరు కొన్న నష్టపోతారని పేర్కొన్నారు.సీజ్ చేసిన భవనాలలో ఎలాంటి పనులు నిర్వహించరాదని ఒకవేళ నిర్వహిస్తే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. అయితే కొన్ని భవనాలను సీజ్ చేసిన తర్వాత బిల్డర్లు లోలోపల పనులు చేసి అమ్మకాలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అయితే ఇటీవల సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై ఏసీపీ పావని కఠినంగా వ్యవహరిస్తున్నారని అయితే రాజకీయ నాయకుల,ప్రజా ప్రతినిధుల వత్తిడి అధికంగా ఉందని స్థానికులు పేర్కొన్నారు. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో చాలా అక్రమ అపార్ట్మెంట్లు ఇప్పటికి నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిపై జిహెచ్ఎంసి విజిలెన్స్ విభాగం టౌన్ ప్లానింగ్ విభాగం కఠినంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు. భవనాన్ని సీజ్ చేసిన కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ నర్సింగ్ రావు, న్యాక్ ఇంజనీర్ ప్రకాష్, చైన్ మెన్ లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ రోడ్ల నిర్మాణం

**దశలవారీగా పనులు వేగవంతం చేయాలన్న భట్టి**

**మొదటి దశలో రూ.10,986 కోట్లతో నిర్మాణం: కోమటిరెడ్డి**



హైదరాబాద్,**అక్టోబర్ 9 ప్రజావినికిడి:** రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులను దశలవారీగా వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సూచించారు. గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హ్యామ్ రోడ్ల నిర్మాణ పక్రియలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. రోడ్ల రూపకల్పనలో ట్రాఫిక్ సర్వేలను పరిగణనలోకి తీసుకోవాలని, రోడ్లు ఎక్కువగా ఉపయోగించే ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. హ్యామ్ ప్రాజెక్ట్ మొదటి దశకు సంబంధించిన టెండర్లను అతి త్వరలో పిలవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్ల నిర్మాణం పారదర్శకంగా, నాణ్యతతో కూడిన విధంగా జరగాలని ఆయన పేర్కొన్నారు. అధికారులు, శాఖ ఇంజనీర్లు, ప్రాజెక్ట్ కన్సల్టెంట్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దశల వారీగా హ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) రోడ్ల నిర్మాణం చేపడతామని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. మొదటి దశలో రూ.10,986 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు కోమటిరెడ్డి చెప్పారు. మొదటి దశ రోడ్ల నిర్మాణానికి వచ్చే నెలలో టెండర్లు పిలుస్తామన్నారు. మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు రెండు వరుసల హ్యామ్ రోడ్లు.. జిల్లా కేంద్రాల నుంచి రాష్ట్ర రాజధానికి నాలుగు వరుసల రోడ్ల నిర్మాణం చేస్తామని వివరించారు.

# హర్షవర్ధన్‌ను పరామర్శించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్

**విద్యార్థుల భద్రతపై నిర్లక్ష్యం చేస్తే సహించం. ఏఐఎస్ఎఫ్**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పరిధిలోని చటాన్‌పల్లి గురుకుల పాఠశాలలో చోటుచేసుకున్న విద్యార్థి అనారోగ్య ఘటన ఆందోళన కలిగిస్తోందని ఏఐఎస్ఎఫ్ఐ నేతలు అన్నారు.ఫినాయిల్ తాగి అస్వస్థతకు గురైన విద్యార్థి హర్షవర్ధన్ ప్రస్తుతం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఈ విషయం తెలిసిన ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ గురువారం ఆస్పత్రికి వెళ్లి విద్యార్థిని పరామర్శించారు.విద్యార్థి ఆరోగ్య స్థితిని వైద్యుల నుంచి తెలుసుకున్నారు.అనంతరం ఆయన విద్యార్థి తల్లిదండ్రులను కలసి సంఘటనకు గల కారణాలను వివరంగా ఆరా తీశారు.తర్వాత చటాన్‌పల్లి గురుకుల పాఠశాలను సందర్శించిన ఆకాష్ నాయక్ అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆకాష్ నాయక్ మాట్లాడుతూ,గతంలో కూడా విద్యార్థుల భద్రతపై పలు ఫిర్యాదులు వచ్చినా సరైన చర్యలు చేపట్టలేదు.నేడు ఇలాంటి ఘటనలు జరగడం విచారకరం. విద్యార్థుల ప్రాణాల విషయంలో నిర్లక్ష్యం వహించకూడదని హెచ్చరించారు.విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేస్తూ,సంఘటనపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలను వెలికి తీయాలని ప్రభుత్వాన్ని కోరారు.విద్యార్థుల భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాలని,పాఠశాలల్లో ఉన్న లోపాలను తక్షణమే సరిదిద్దాలని ఆకాష్ నాయక్ సూచించారు.చటాన్‌పల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ప్రీతి మాట్లాడుతూ,సంఘటనపై అంతర్గత విచారణ కొనసాగుతోంది.విద్యార్థి ఆరోగ్యం స్థిరంగా ఉంది.ఈ ఘటనకు గల కారణాలను పూర్తిగా నిర్ధారించిన తరువాత అన్ని నిజా నిజాలను వెల్లడిస్తాము అని స్పష్టం చేశారు.విద్యార్థుల భద్రతపై రాజీ ఉండకూడదు.గురుకుల విద్యాలయాలు విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే ఆలయాలు కావాలి,ఆందోళనకు కారణమయ్యే ప్రదేశాలు కాదు,అని ఆకాష్ నాయక్ వ్యాఖ్యానించారు. స్థానికులు,తల్లిదండ్రులు కూడా పాఠశాలల్లో భద్రతా చర్యలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని,బాధ్యులపై కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు ఉండవా..

**అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో అధికారుల వెనకడుగు..**

**అధికారుల నిర్లక్ష్యానికి జిహెచ్ఎంసి నియమ నిబంధనలు పేపర్లకే పరిమితం..**

**అక్రమ నిర్మాణాలను సీజ్ చేయాలని కమిషనర్ ఆదేశాలు గాలికేనా..?**

**కమిషనర్ ఆదేశాలను అమలుపరచడంలో నిర్లక్ష్యం చూపుతున్న ఏసీపీలు..**




**ప్రజావినికిడి,(సికింద్రాబాద్):**
సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతుంది. అధికారులకు ఫిర్యాదులు చేసిన, పత్రికలో కథనాలు వచ్చిన చర్యలు తీసుకోకుండా కాలక్షేపం చేయడం వెనకాల లంచాల కోసమే ఆశ పడుతున్నారా..? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. చాలావరకు సీతాఫలమండి,బౌద్ధ నగర్ డివిజన్ లో బిల్డర్లు చిన్నచిన్న గల్లీలలో 5,6 అంతస్తుల అక్రమ అపార్ట్మెంట్ నిర్మాణాలు చేసి లక్షలలో అమ్ముకుంటారు. దానికి టౌన్ ప్లానింగ్ చైన్ మెన్,సెక్షన్ ఆఫీసర్,ఏసిపి, డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్ వరకు పూర్తిగా సహకరిస్తారు. ఎందుకంటే ఎవరి వాటా వాళ్లకు వెళు తుంది కాబట్టి ఇది అక్రమమని ఎవరైనా ఫిర్యాదులు చేస్తే చర్యలు తీసుకోకుండా మౌనంగా ఉంటారు. అధికారుల అవినీతి తీవ్ర స్థాయికి చేరింది. ప్రజల పక్షాన ప్రశ్నించి అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోమని గెలిపించిన కార్పొరేటర్లు అధికారులకు అండగా నిలిచి అక్రమాలకు సై అంటారు.ఇందులో వీళ్లకు కూడా పారితోషకం బాగానే ఉంటుంది దానికి తోడు కొన్ని అక్రమ నిర్మాణాలలో ముందుగానే కార్పొరేటర్లు అందిన కాడికి దండుకొని అధికారులకు అది మనకు తెలిసిన వాళ్ళది లేదా నీకింత నాకింత అంటూ బేరసారాలు చేసి అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోకుండా ముందుగానే సెటిల్మెంట్లు చేసుకుంటారు.ఇలా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అక్రమ నిర్మాణాల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా 30 వేల నుండి 30 లక్షల వరకు అన్నట్లుగా హ్యాపీగా జరుగుతుంది.ఇదంతా డిప్యూటీ,జోనల్ కమిషనర్ల కనుసైగల్లో జరుగుతుందన్నది బహిరంగ రహస్యమే.. బౌద్ధ నగర్ డివిజన్ పరిధిలో పక్కింటి నెంబర్ 12%-11-%1153 పక్కన ఒక భవనం 6 అంతస్తులు,మరొక భవనం 5 అంతస్తులు బయట వైపు రంగులు వేసి లోలోపల పనులు చేస్తున్నారు.వీటిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు ఫిర్యాదు చేసిన పత్రికలో కథనాలు వచ్చిన ఇప్పటివరకు భవనాలను సీజ్ చేయకుండా కూల్చివేతలు చేయకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు కాపాడడం వెనక అంతర్యం ఏమిటో జిహెచ్ఎంసి కమిషనర్ కె తెలియాలి.డిప్యూటీ కమిషనర్లు జోనల్ కమిషనర్లు ఉన్నత అధికారులు ప్రజావాణిలో కానీ ఇన్వార్డులో కానీ అక్రమ నిర్మాణాలపై ఈ అధికారులకు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులు చేస్తే మరి దానిని అవినీతికి పాల్పడుతున్న ఏసీపీలకే ఫార్వర్డ్ చేసి చేతులు దులుపుకుంటారు. అంటే అర్థం చేసుకోవచ్చు డిప్యూటీ కమిషనర్ల జోనల్ కమిషనర్ల హస్తం ఎంత ఉందో అని అదే అవినీతికి పాల్పడని లంచాలు తీసుకొని డిప్యూటీ,కమిషనర్ జోనల్ కమిషనర్ లు ఉండి ఉంటే కచ్చితంగా చర్యలు తీసుకొనేవారు అలా తీసుకోలేదు కాబట్టే ఇప్పుడు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ అంతస్తులు, అక్రమ అపార్ట్మెంట్లు తో నిండిపోయింది. దానితో ట్రాఫిక్,బోరు నీరు,తాగునీటి సమస్య,డ్రైనేజీ సమస్యలు వస్తున్నాయి.అయిన మన అధికారులు లంచాలు తీసుకోవడంలో అక్రమాలు చేయించడంలో తగ్గేదేలే అన్నట్లు మారారు.మరి పాలించే మంత్రులైన, ముఖ్యమంత్రి అయిన చర్యలు తీసుకుంటారా అంటే అది లేదు ఇలా తిల పాపం తలపిడికడు అన్నట్లుగా వాళ్లు కూడా మౌనం వహించడంతో అవినీతి అక్రమాలే రాజ్యమేలుతున్నాయి. చర్యలు ఎవరు తీసుకుంటారు.అంటే కోర్టును ఆశ్రయించాలి అందులో ఎన్నో మెలకలు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ శాఖకు అడ్వకేట్లుగా వ్యవహరిస్తారు.ఇక వాళ్ల లంచాల దాహానికి అవినీతికి అంతే ఉండదు జిహెచ్ఎంసికి న్యాయం అనే మాట చేయకుండా ఎదుటి పార్టీకి అమ్ముడుపోయి పూర్తిగా అవినీతి చేయడంలో వాళ్ళని మించిన వాళ్లు మరొకరు లేరన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక సాధారణ వ్యక్తి కోర్టుని ఆశ్రయిస్తే న్యాయం జరుగుతదా అంటే కోర్టు ఆదేశాలను కూడా లెక్కచేయరు టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకంటే ముందుగానే లంచాలు తీసుకున్నారు.కాబట్టి ఇలా అవినీతి మాయలో అక్రమ నిర్మాణాల దందా హ్యాపీగా జరుగుతుంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# చిత్రాలు సేయరో

# శివుడో శివుడా..

◆చదివింది రెండో క్లాస్.. వంటల్లో ఫస్ట్ క్లాస్..

◆అదిరే బిరియానీకి అడ్రస్ డైమండ్ బావర్చి..

◆పూటకు గతి లేని స్థితి నుంచి కోట్లకు పడగలెత్తిన శివ..

◆షాద్ నగర్ లో విస్తరిస్తున్న డైమండ్ బావర్చి హొటళ్లు..

◆స్వయంకృషితో ఎదిగిన నలభీముడు..

◆షాద్ నగర్ లో "జైలు బిర్యాని" తెలుసా మీకు..?



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**

స్వయంకృషి సినిమా చూశారా..గుడి దగ్గర చెప్పులు కుట్టుకునే ఓ యువకుడు తన శ్రమతో ఇంటింటా ఎదిగి కోట్లకు పడగలెత్తే ధనికుడిగా మారుతాడు...అచ్చం అలాంటి కథ షాద్ నగర్ లో ఈ యువకుడిది.దేవుడు అతనికి ఆస్తిపాస్తులు ఇవ్వలేదు.. ఐశ్వర్యాలు ఇవ్వలేదు..రెక్కాడితే తప్ప డొక్కాడని పేదరికాన్ని మాత్రమే ఇచ్చాడు..కానీ దానితో పాటు రుచికరమైన వంట చేసే ఒక కళను ఇచ్చాడు.ఇది ఒక్కటి చాలనుకున్నాడు..ఆపాకశాస్త్రాన్నే తన ప్రగతికి అస్త్రంగా ఎన్నుకున్నాడు..ఒక్క అడుగుతో మొదలుపెట్టి..ఒక్కో అడుగు ముందుకు సాగుతూ భవితవ్యం వైపు అడుగులు ముందుకు వేశాడు.. కట్ చేస్తే కూటికి గతి లేని స్థాయి నుంచి కోటీశ్వరుడు గా ఎదిగాడు..షాద్ నగర్ పట్టణంలో డైమండ్ బావర్చి హొటళ్ల నిర్వాహకుడు శివ అలియాస్ డైమండ్ బావర్చి శివ కథ ఇది. మారుమూల గిరిజన ఫరూక్ నగర్ మండలం వేలిజర్ల ఎన్న గడ్డ తాండాలో గిరి పుత్రుడుగా పుట్టిన ఈ యువకుడు తన తలరాతను తాను అద్భుతంగా మలుచుకున్న తీరు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తుంది. ప్రతిభ,పట్టుదల కలిపి ముందుకు సాగితే గెలుపు వరిస్తుంది.. అని మరోసారి రుజువయింది.. ఒక్కసారి అరచేతితో అద్భుతమైన వంటలు చేసే ఈ సిత్రాల శివుడి కథ ఏంటో చూద్దామా..

## ఇది కథ కాదు..

వింటే ఒక సినిమా కథలా ఉంటుంది.. కానీ ఇది కథ కాదు నిజం..మారుమూల తండాలో గిరి పుత్రుడిగా జన్మించిన శివ బతుకుతెరువును వెతుక్కుంటూ షాద్ నగర్ కు చేరుకున్నాడు.కేవలం రెండవ తరగతి చదివిన ఈ యువకుడికి బతకడానికి ఏంమార్గం కనిపించకపోవడంతో అడ్డా మీద కూలిగా తన జీవితాన్ని మొదలు పెట్టాడు.ఆ తర్వాత ఒక హొటల్లో చేరి టేబుళ్ల తుడిచాడు.ఆ తర్వాత వెయిటర్ గా పని చేశాడు.అక్కడ నుంచి మెల్లగా వంట మాస్టర్ కింద అసిస్టెంట్ గా వెళ్లి వంటలు ఎలా చేస్తారో నేర్చుకున్నాడు.ఇక్కడే అతని జీవితం మలుపు తిరిగింది. చేసే వంటకాలను మరింత కొత్త తరహాగా ఎలా అందించవచ్చు ఆలోచించాడు.తన మేధస్సుకు పదును పెట్టి బిర్యానికి సంబంధించిన కొత్త కొత్త మసాలాలు తయారు చేశాడు. స్పెషల్ బిర్యానీ చేయడంలో సంథింగ్ స్పెషల్ అనిపించుకున్నాడు. వెంకటేష్ గౌడ్ అనే వ్యక్తి దగ్గర రోజువారీ కూలీగా రూ.300కు వంట చేయడం మొదలుపెట్టాడు. క్రమంగా వివాహాలలో వంటలు చేయడం వంటి కార్యక్రమాలతో తన పరిస్థితిని చక్క దిద్దుకున్నాడు.








## ఊహించని మలుపు..

అలా వంటలను నమ్ముకుని ముందుకు సాగుతున్న శివ జీవితం ఊహించని మలుపు తిరిగింది. ఒకసారి ఫరూక్ నగర్ మండలం మధురాపూర్ గ్రామంలో ఓ శుభకార్యంలో చేసిన వంటలు అక్కడి వారికి విపరీతంగా నచ్చాయి. దీనితో తానే స్వయంగా ఓ హొటల్ పెట్టి తక్కువ ధరలో మంచి బిరియాని నాణ్యంగా అందించాలని సంకల్పించాడు.అలా పట్టణంలోని పరమేశ్వర టాకీస్ రోడ్డులో డైమండ్ బావర్చి బిర్యాని సెంటర్ ను ఏర్పాటు చేశారు.ఇది అనుకున్న రీతిలో సక్సెస్ కావడంతో మెల్లగా పాత జాతీయ రహదారి పైన మరో డైమండ్ బావర్చి హొటలను ఏర్పాటు చేశాడు.ఈ హొటల్ లో ఒక్కడే వంటలు చేసి వడ్డించడం,సప్లై చేయడం,టేబుల్స్ తుడుచుకోవడం చేసేవాడు.ఈ రెండు సక్సెస్ కావడంతో తాజాగా ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా ఒక పెద్ద బావర్చి బిర్యాని సెంటర్ ను ఏర్పాటు చేశాడు.ప్రస్తుతం దీనిని పరిగి రోడ్డుకు కూడా విస్తరించాడు.ఇలా మొత్తం ఇప్పుడు నాలుగు బ్రాంచ్ లు దిగ్విజయవంతంగా నడుస్తున్నాయి. అంతేకాకుండా ప్రస్తుతం ప్రధాన హైవే రోడ్డు బైపాస్ లో సొంతంగా స్థలం తీసుకుని అక్కడ డైమండ్ బావర్చి సెంటర్ తో పాటు, బ్లాంకెట్ హాల్,మినీ ఫంక్షన్ హాల్,లాడ్జి వంటివి ఏర్పాటు చేస్తున్నాడు.ఇక్కడ ప్రత్యేకంగా జైలు మండి కూడా ఏర్పాటు చేశాడు.ఇది అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం ఇదే అతని మెయిన్ బ్రాంచ్.జైలు మండి బిర్యాని కోసం యువత భలే క్రేజ్ తో ఎగబడి తింటారు.

## ఇతరులకు అవకాశం..

తాను ఏర్పాటు చేసిన హొటళ్ల ద్వారా వందల మందికి ఉపాధి కల్పిస్తున్న ఈ ఒక్కడు ఇతరులకు కూడా ఫ్రాన్చైసి కింద ఈ హొటల్ ని పెట్టుకునే అవకాశం కల్పిస్తున్నారు.అలా పెట్టుకునే వారికి మసాలాలు స్వయంగా తానే తయారు చేసి ఇస్తానని చెప్తున్నాడు. ఇతని ఎదుగుదలను చూసి ఇతనిపై ప్రత్యేక స్టోరీ చేసిన రాజ్ న్యూస్ ఇతనికి ప్రత్యేకంగా అవార్డును అందించింది.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతిల మీదుగా బెస్ట్ బిజినెస్ మాన్ పురస్కారాన్ని అందుకున్నారు. మరోవైపు అన్నదమ్ముల మధ్య తన వంతుకు వచ్చిన అరఎకరం భూమిలో వ్యవసాయం కూడా చేస్తున్నాడు.ఓవైపు వ్యాపారిగా,మరోవైపు రైతుగా ద్విపాత్రాభినయం చేస్తూ ముందుకు సాగుతున్నాడు.వజ్రం లాంటి వంటలు అనే పేరు వచ్చేలా డైమండ్ బావర్చి అనే పేరును పెట్టినట్లు చెబుతున్నారు. తక్కువ లాభంతో ఎక్కువ నాణ్యతగా వీటిని అందజేస్తున్నట్లు వివరించాడు. తనకున్న పాకశాస్త్ర ప్రావీణ్యంతో అతి కొద్ది సమయంలో ఎదిగి మన్ననలు పొంది ఆదర్శంగా నిలిచాడు శివ.ప్రస్తుతం షాద్ నగర్ పట్టణంలో ఎక్కడ చూసినా కొనసాగుతుంది ఇతని స్పెషల్ బిర్యాని హవా..





# సంక్షేమ హాస్టళ్ల తీరు మారేదెప్పుడు?

**అక్టోబర్9ప్రజావినికిడి:**
సంక్షేమ హాస్టళ్లు ప్రాణాలు తీస్తున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పదుల సంఖ్యలో పిల్లలు ఇటీవలి కాలంలో మృత్యు ఒడికి చేరారు. ఇందుకు రకరకాల కారణాలు ఉన్నాయి. అయితే అన్ని కారణాలు ఒకే విధంగా ఉన్నాయి. ఇందులో సర్కార్ వారి నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. విద్యారంగం, సంక్షేమ హాస్టళ్ల విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాల్లో నిర్లక్ష్యం తాండవిస్తోంది. ఓట్ల పథకాలపై ఉన్న శ్రద్ధ హాస్టళ్లపై లేదు. పాఠశాలల అభివృద్ధిపై లేదు. వైద్యరంగం అభివృద్ధిపై లేదు. సర్కార్ వారి మాటలు నమ్మి పిల్లలను హాస్టళ్లకు పంపిన తల్లిదండ్రులు క్షోభకు గురవుతున్నారు. సాంఘిక, ఆర్థిక అసమానతల కారణంగా చదువులు అర్ధాంతరంగా ఆగిపోకూడదన్న సంకల్పంతో గురుకులాలు, వసతి గృహాలు ఏర్పాటయ్యాయి. ఆరోగ్యకరమైన, గౌరవ ప్రదమైన, స్వేచ్ఛాయుత పరిస్థితుల్లో ఎదిగే అవకాశాలను, సౌకర్యాలను పిల్లలకు అందిస్తూ ఉన్నత విద్యావంతులను చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. అణగారిన వర్గాల విద్య, ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ సామాజిక అన్యాయం, దోపిడీల నుంచి వారిని రక్షించాల్సి ఉంది. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేటీకరణ విధానాలతో విద్య అంగడి సరుకుగా మారిపోయింది. రాజ్యాంగం నిర్దేశించిన కర్తవ్యాల అమలు ఊసేలేదు. సరళీకరణ విధానాలతో కుటుంబాలు గడవడమే కష్టమవుతున్న పరిస్థితుల్లో పేద, అణగారిన వర్గాలకు చెందిన లక్షల మందికిపైగా పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లే ఆధారమవుతున్నాయి. వీటికి సకాలంలో



నిధులు మంజూరు చేయకపోవడం, డైట్ ఛార్జీలు చెల్లించకపోవడం ఆనవాయితీగా మారిపోయింది. మెనూ అమలు ఊసేలేదు. పౌష్టికాహారం అందకపోవడం, తాగునీటి కాలుష్యం, అపరిశుభ్రత తదితర కారణాల వల్ల తరచూ అతిసార, విషజ్వరాలు, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులకు గురవడం సర్వసాధారణమైపోయింది. విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనలు సైతం వెలుగుచూస్తున్నాయి. తెలంగాణలో ఘనత వహించిన కెసిఆర్ పాలనలో హాస్టళ్లు ఘనంగా వెలిగాయని, ఇప్పుడు హాస్టళ్లలో మరణ మృదంగం మోగుతోందని ఇటీవలి కాలంలో కెటిఆర్ బృందం ఘోషించింది. మరి పదేళ్లలో హాస్టళ్లు బాగుంటే..బాగుచేసి ఉంటే ఇప్పుడే ఎందుకు ఈ అధ్వాన్న పరిస్థితి వచ్చిందో నాటి బిఆర్ఎస్ పాలకులు చెప్పలేకపోయారు. పదేళ్ల అధికారం మత్తులో అంతా బాగుందని ప్రచారం చేసుకున్నారు. బంగారు పళ్లెంలో పిల్లలు భోంచేస్తున్నారని బిల్డప్ ఇచ్చారు. ఇక ఇప్పుడ రేవంత సర్కార్ కూడా అంతకు మించి అన్నట్లుగా వ్యవహరిస్తోంది. రకరకాల స్కూళ్ల పేరుతో ఊదరగొడుతోంది. స్కూళ్లనే అభివృద్ధి చేసి,పిల్లలను తల్లిదండ్రులకు చేరువ చేసి,హాస్టళ్లను తగ్గించాలన్న ప్రణాళిక ఉన్నట్లు చెప్పారు. కానీ అలా జరగలేదు. స్కూళ్లలోనే హాస్టల్ వసతులు కల్పించి, పిల్లలను తల్లిదండ్రులకు చేరువ చేస్తామన్న ఆలోచన బాగానే ఉన్నా అదీ కార్యరూపం దాల్చలేదు. కస్మోటిక్ ఛార్జీలు పెంచామని చెప్పారు. కానీ ఏ హాస్టల్‌లో ఏ మేరకు సౌకర్యాలు ఉన్నాయో గుర్తించడం లేదు. అందరి సంక్షేమమే తమ లక్ష్యమంటూ ఊదరగొడుతున్న ప్రభుత్వాలు అధికారం అనుభవించడం కోసం నానా కబుర్లు చెప్పి కాలం గడిపేస్తున్నారు. చంద్రబాబు సమీక్షించని రంగం లేదు. అలాగే అడుగు ముందుకు పడిన దాఖలాలు కూడా లేవు. దీంతో హాస్టళ్లు, గురుకులాల్లో చదువుకుంటున్న చిన్నారుల ఆలనా పాలనా పట్టించుకునే వారే లేకుండా పోయారుజ ఏళ్ల తరబడి కలుషిత నీరు తాగుతున్నా, మెనూ ప్రకారం ఆహారం అందకపోయినా, హైకోర్టు చీవాట్లు పెట్టినా పరిస్థితుల్లో మార్పేమీ రావడం లేదు. గిరిజన ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఇటీవల ఓ గిరిజన హాస్టల్‌లో ఇద్దరు చిన్నారులు మృత్యువాత పడ్డారు. మంత్రులు వెళ్లి పరామర్శించారు. హాస్టళ్లను తనిఖీ చేశారు. కానీ మార్పు లేదు. పార్వతీపురం జిల్లా
కురుపాం గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో కలుషిత నీరు తాగడం వల్లే 9, 10 తరగతులు చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు ప్రాణాలు కోల్పోయారు. 5వ తరగతి నుంచి ఇంటర్ వరకూ చదువుతున్న 611 మంది బాలికల్లో 140 మంది పచ్చకామెర్లకు గురై జిల్లా కేంద్ర, విశాఖ కెజిహెచ్‌లలో చికిత్స పొందుతున్నారు.విద్యార్థులకు తగినన్ని మరుగుదొడ్లు, బాత్రూమ్‌లు లేకపోతే ఎలా? అవసాన దశలో ఉన్న హాస్టల్ భవనాలు కూలిపోతే విద్యార్థులేం కావాలి? మన ఇంట్లో పిల్లల్ని నేలపై పడుకో బెడతామా? ఏటా ప్రభుత్వం కేటాయించే కోట్ల రూపాయలు ఏమవుతున్నాయి? అన్నదానికి సమాధానం లేదు.పరిస్థితుల్లో ఏమాత్రం మార్పు లేదనడానికి కురుపాం హాస్టల్ దుస్థితే నిదర్శనం. ఆర్ఒ సిస్టమ్ పాడై, పరిశుభ్రమైన తాగునీరు అందుబాట్లో లేకపోవడమే విద్యార్థినుల ప్రాణాంతక పచ్చకామెర్లకు ప్రధాన కారణం. పిల్లలు ఇళ్ల వద్ద చనిపోతే ప్రభుత్వానిది బాధ్యతెలా అవుతుందని, నష్టపరిహారం ఎలా ఇస్తామని పార్వతీపురం జిల్లాకే చెందిన రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి వ్యాఖ్యానించారు. కనీస మౌలిక వసతులు కల్పించడంలో వైఫల్యం వల్లే వారు హాస్టళ్లలో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారన్న విషయాన్ని పట్టించుకోక పోవడం సమంజసమా? బాధితులు, గిరిజనులు డిమాండ్ చేసిన విధంగా? మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించడంతోపాటు సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. పిల్లలకు, వృద్ధులకు హాస్టళ్లు ఉన్నాయని, పశువులకు కూడా హాస్టళ్లు ఏర్పాటు చేస్తామని ఇటీవల సిఎం చ చంద్రబాబు ప్రకటించారు. పిల్లల హాస్టళ్లను మెరుగుచేయకుండా పశువులకు హాస్టల్ అనడం సమంజస మేనా? ఆర్థిక, సామాజిక అంతరాలకు అతీతంగా నవతరాన్ని తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వాలు కార్యాచరణలోకి దిగితేనే ఇటువంటి పరిస్థితులను అధిగమించగలం. ఆ దిశగా ప్రజలంతా సంఘటితంగా ఒత్తిడి తేవాలి. ప్రభుత్వాలు కూడా ఇంకా ఎంతోకాలం మభ్య పెట్టే పనులు మానుకోవాలి. స్కూళ్లను బలోపేతం చేసే యత్నాలు ముమ్మరం చేయాలి. నిధులు కేటాయించాలి. అప్పుడే భావితరం ఆరోగ్యవంతంగా చదువుకుని సమాజంలోకి అడుగపెట్టగలదు.

# అడుగడుగునా జనంతో మమేకం

## జగన్ కాన్వాయ్‌లో భారీగా జనం రాక -స్టీల్ ప్లాంట్ కార్మికులకు భరోసా





అనకాపల్లి**అక్టోబర్9ప్రజావినికిడి:**
మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అనకాపల్లి జిల్లా పర్యటన నేపథ్యంలో జాతీయ రహదారిపై జనం గుమిగూడొద్దని పోలీసులు ఆంక్షలు విధించినా అందుకు విరుద్ధంగా వైకాపా శ్రేణులు భారీగా చేరారు. అయితే, రోడ్డు మార్గంలో వెళ్తున్న జగన్‌ను కలిసేందుకు ప్రజలు, వైకాపా కార్యకర్తలు రోడ్లపైకి చేరుకున్నారు. పోలీసులు విధించిన ఆంక్షలను జగన్ లెక్కచేయకుండా మార్గమధ్యంలో అక్కడక్కడా ఆగుతూ ప్రజల నుంచి వినతులు తీసుకున్నారు. దీంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలు చోట్ల అంబులెన్సులు సైతం వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. విశాఖపట్నంలో జగన్ రోడ్ షో జనసందోహం మధ్య కొనసాగింది. తాడేపల్లిలోని తన నివాసం నుంచి విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ఆయన విశాఖ ఎయిర్ పోర్ట్ నుంచి నర్సీపట్నం రోడ్డు మార్గాన బయల్దేరారు.. పోలీసులు షరతుల మధ్య జగన్ టూర్ పై ఉత్కంఠ కొనసాగగా, పోలీసులు నిర్దేశించిన పెందుర్తి., అనకాపల్లి మీదుగా మెడికల్ కాలేజ్ దగ్గరకు చేరుకున్నారు. కాకాని నగర్ దగ్గర వైఎస్ జగన్‌ను వైజాగ్ స్టీల్ ఎ÷-లాంట్ కార్మికులు కలిశారు.. ఈ సందర్భంగా తమ సమస్యలపై జగన్‌కు వినతి పత్రం అందజేశారు. స్టీల్ ప్లాంట్ కార్మికులకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని జగన్ భరోసా ఇచ్చారు.. 10 నిముషాలకు పైగా కార్మిక సంఘాల నాయకులతో మాట్లాడారు. ఆ తర్వాత రోడ్ షోలో జగన్ ను కలిశారు న్యాయవాదులు.. తమ సమస్యలపై వినతి పత్రం అందజేశారు.. అండగా ఉంటానని లాయర్లకు హామీ ఇచ్చారు.. మరోవైపు, వైఎస్ జగన్‌ను కలిసేందుకు బల్క్ డ్రగ్ పార్క్ బాధితులు.. నక్కపల్లి మండలానికి చెందిన 16 గ్రామాల మత్స్యకారులు రాగా.. జి.భీమవరం వద్ద పోలీసులు అడ్డుకున్నారని వైసీపీ నేతలు చెబుతున్నారు.. జగన్‌ను కలిసేందుకు అనుమతి లేదని పోలీసుల అంటుండగా.. కలిసి తీరుతామని పట్టుబట్టారు మత్స్యకారులు. అయితే, వైఎస్ జగన్ రోడ్డు షోకు పెద్ద ఎత్తున తరలివచ్చారు వైసీపీ శ్రేణులు.. ఓవైపు పోలీసులు ఆంక్షలు ఉన్నా.. వాటిని లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో వచ్చి జగన్‌కు స్వాగతం పలికారు.. ఇక, వారికి అభివాదం చేస్తూరోడ్‌లో ముందుకు సాగారు.

# సిజెఐ గవాయ్‌పై దాడి యత్నం కేసు

## రాకేశ్ సభ్యత్వాన్ని రద్దు చేసిన బార్ అసోసియేషన్



న్యూఢిల్లీ,**అక్టోబర్9ప్రజావినికిడి:**
సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడికి పాల్పడిన న్యాయవాది రాకేశ్ కిశోర్‌పై సుప్రీంకోర్ట్ బార్ అసోసియేషన్ చర్యలు ప్రారంభించింది. రాకేశ్ సభ్యత్వాన్ని రద్దు చేసింది. దీంతోపాటు న్యాయస్థానం ప్రాంగణంలోకి కూడా ప్రవేశించకుండా ఆయన ఎంట్రీ కార్డును రద్దు చేసింది. తాజా ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది. సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై ఓ న్యాయవాది దాడి చేసిన ఘటన తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఇలాంటి అస్థిరమైన ప్రవర్తన కోర్టు అధికారికి పూర్తిగా తగదని, వృత్తిపరమైన నీతిని తీవ్రంగా ఉల్లంఘించడమేనని పేర్కొంది. సుప్రీంకోర్టు గౌరవాన్ని కూడా కాలరాయడమేనని తెలిపింది. న్యాయవాది రాకేశ్ కిశోర్ చేసిన దాడి స్వతంత్ర న్యాయవ్యవస్థపై.. పవిత్రమైన కోర్టు గది కార్యకలాపాలపై జరిగిన ప్రత్యక్ష దాడిగా అభివర్ణించింది. కాగా.. ఘటన నేపథ్యంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇప్పటికే రాకేశ్ కిశోర్ లాయర్ లైసెన్స్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇటీవల ఓ కేసు విచారణ సమయంలో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్‌పై లాయర్ కిశోర్ తన కాలి బూటుతో దాడికి యత్నించారు. భద్రతా సిబ్బంది అప్రమత్తమై దాన్ని అడ్డుకొని ఆయన్ను బయటకు తరలించారు. ఈ క్రమంలో ఆయన 'సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించేది లేదు' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీజేఐ స్పందిస్తూ.. ఇలాంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయలేవన్నారు. ఈ ఘటనను ప్రధాని మోదీతో సహా పలు రాజకీయ పార్టీల అగ్రనేతలు, న్యాయవాదుల సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.

# శ్రీలంక నేవీ అదుపులో 30మంది తమిళ జాలర్లు

## తమ జలాల్లోకి ప్రవేశించడంతో అదుపులోకి తీసుకున్న నేవీ

కొలంబో,**అక్టోబర్9ప్రజావినికిడి:**అంతర్జాతీయ జల్లాల్లో వేటాడారనే అరోపణలతో శ్రీలంక నేవీ 30 మంది తమిళనాడు మత్స్యకారులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు గురువారం తెలిపారు. నాలుగు ట్రాలర్లను స్వాధీనం చేసుకున్నారని అన్నారు. తర్వాత వారిని అధికారికంగా అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. తమిళనాడు మత్స్యశాఖ సమాచారం ప్రకారం.. బుధవారం ఉదయం రామేశ్వరం జెట్టీ నుండి 339 పడవలకు టోకెన్లు జారీ అయ్యాయి. తంగచిమడం, రామేశ్వరం మరియు ఇతర ప్రాంతాల నుడి మత్స్యకారులు సముద్రంలోకి ప్రవేశించారు. రాత్రి 8.00 గంటల ప్రాంతంలో, పాక్ సరిహద్దు వెంబడి నిఘా విధుల్లో ఉన్న శ్రీలంక నేవీ సిబ్బంది మత్స్యకారులను అదుపులోకి తీసుకుని, వారి పడవలను, వారు పట్టిన చేపలను స్వాధీనం చేసుకున్నారు. వారందరినీ శ్రీలంక నావల్ పోర్ట్‌కు తీసుకువెళ్లి, తర్వాత అరెస్ట్ చేశారు.ఈ అరెస్టులను మత్స్యకారుల నేత జేసు రాజా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే శ్రీలంక ప్రభుత్వంతో మాట్లాడి వారి విడుదలను నిర్ధారించాలని డిమాండ్ చేశారు. ఇది మత్స్యకారుల మనుగడ, జీవనోపాధికి సంబంధించిన ప్రశ్న అని, మౌన ప్రేక్షకుల్లా వ్యవహరించడం సరికాదని కేంద్రాన్ని నిలదీశారు. శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, ఓడలతో సహా వారిని వెనక్కి తీసుకురావాలని మరో మత్స్యకార నేత అన్నారు.

# జీఎస్టీ తగ్గింపు ఫలాలు సామాన్యులకు చేరాలి

**అందుకే అవగాహనా కార్యక్రమాలు**

**జగన్ చీప్ పాలిట్రిక్స్ మానుకుంటే మంచిది**

**ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్**




అనంతపురం,**అక్టోబర్9ప్రజావినికిడి::**
జీఎస్టీ తగ్గింపు ఫలాలు సామాన్యులకు చేరాలని జీఎస్టీపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. గురువారం నాడు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన సదస్సులో మంత్రి మాట్లాడుతూ.. పేదలకు ఉపయోగపడే అన్ని రకాల వస్తువులపై జీఎస్టీ తగ్గించామని తెలిపారు. దీని ద్వారా ప్రతి కుటుంబానికి రూ.18 వేలు నుంచి 20 వేలు ఆదా అవుతోందన్నారు. రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ అనుమతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా మాట్లాడారని మంత్రి తెలిపారు. ఇటీవల జరిగిన సమావేశంలో చంద్రబాబు ఈ అంశంపై కేంద్రమంత్రి అమిత్ షా తో మాట్లాడారని.. పేదలకు మంచి చేస్తున్న ఆర్డీటీ గురించి త్వరలో మంచి వార్త వింటారని చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి చీప్ రాజకీయాలు మానుకోవాలని హితవుపలికారు. మెరుగైన సేవలు కోసమే పీపీపీ మోడల్ అని స్పష్టం చేవారు. ప్రపంచం ఓ వైపు పోతుంటే జగన్.. ఏపీని వెనక్కి లాగాలని చూస్తున్నారని విమర్శించారు. ఊరందరిదీ ఓ దారి అయితే ఉలిపిరికట్టది ఓ దారి అన్న చందంగా జగన్ తీరు ఉందంటూ మంత్రి ఎద్దేవా చేశారు.
అంతకు ముందు.. సూపర్ జీఎస్టీ సేవింగ్స్‌లో భాగంగా మెడికల్ షాపుల్లో ధరలను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ ఆనంద్ పరిశీలించారు. మెడికల్ షాపుల్లో గతం కంటే తగ్గిన ధరలను మంత్రి కేశవ్ చూపించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మెడికల్ కాలేజీలను ఎక్కడ ప్రైవేటీకరణ చేయడం లేదన్నారు. పీపీపీ మోడల్‌లో అభివృద్ధి చేయడం కోసం మరింత మెరుగైన సేవలు అందించడానికి ఈ ప్రయత్నమన్నారు. చీప్ పాలిటిక్స్ చేయడం జగన్ మార్చుకోవాలని.. పీపీపీ మోడల్ అనేది సరైన నిర్ణయమని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ కర్నూలు జిల్లా పర్యటన అనేది సూపర్ జీఎస్టీ సేవింగ్స్‌లో భాగమని మంత్రి పయ్యవుల కేశవ్ పేర్కొన్నారు.

# 20న తిరుమలలో దీపావళి ఆస్థానం

## ఆర్జిత సేవలను రద్దు చేసిన టిటిడి



తిరుమల**అక్టోబర్9ప్రజావినికిడి::** తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా అక్టోబరు 20 తేదీన దీపావళి ఆస్థానాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. దీపావళి ఆస్థానం కారణంగా అక్టోబరు 20న కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది. తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు.దీపావళి నాడు ఉదయం 7 నుండి ఉదయం 9 గంటల వరకు బంగారు వాకిలి ముందు గల ఘంటా మండపంలో దీపావళి ఆస్థానం జరుగుతుంది. ఆస్థానంలో భాగంగా శ్రీమలయప్పస్వామి దేవేరులతో కలిసి ఘంటా మండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాల వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపు చేస్తారు. సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనులవారిని కూడా స్వామివారి ఎడమ పక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపు చేస్తారు. ఆ తరువాత స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. దీంతో దీపావళి ఆస్థానం పూర్తవుతుంది. కాగా సాయంత్రం 5 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# నాపై దాడి నాటకం కాదు..

## నిజంగానే జరిగింది: సైఫ్ అలీఖాన్



బాలీవుడ్ ప్రముఖ నటుడు సైఫ్ అలీఖాన్, తనపై ఈ ఏడాది జనవరిలో జరిగిన దాడి ఘటనపై తాజాగా స్పందించారు. ఆ దాడిని కొందరు ఒక నాటకంగా ప్రచారం చేయడం తనను తీవ్రంగా బాధించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొన్నిసార్లు వాస్తవాలను కూడా జనం నమ్మరని, మనం అలాంటి సమాజంలో జీవిస్తున్నామని అన్నారు.

ఇటీవల ఓ టాక్ షోలో పాల్గొన్న సైఫ్ ఈ విషయంపై మాట్లాడుతూ, “ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయినప్పుడు నేను నడుచుకుంటూ బయటకు వచ్చాను. అంబులెన్స్ లేదా వీల్‌చైర్‌లో కనిపిస్తే నాకేదో తీవ్రమైన గాయాలయ్యాయని అభిమానులు కంగారుపడతారని భావించాను. నేను బాగానే ఉన్నానని వారికి భరోసా ఇవ్వడానికే అలా చేశాను. కానీ, కొందరు దీన్ని తప్పుగా అర్థం చేసుకున్నారు. అసలు దాడే జరగలేదని, ఇదంతా కేవలం ఒక నాటకమని ప్రచారం చేశారు. కానీ నా గాయాలు, నా పరిస్థితి పూర్తిగా నిజం” అని వివరించారు.ఈ ఏడాది జనవరి 16న సైఫ్‌పై ఓ దుండగుడు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన ముంబయి పోలీసులు... బంగ్లాదేశ్‌కు చెందిన మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహజాద్ అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు. కేవలం రూ.30 వేల కోసమే అతను ఈ దాడికి పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. వారం రోజుల చికిత్స అనంతరం సైఫ్ కోలుకున్నారు. ఈ ఘటన తన జీవితంలో ఒక తీవ్రమైన అనుభవమని, మీడియా, అభిమానుల స్పందన కూడా తనకు ఒక పాఠం నేర్పిందని సైఫ్ పేర్కొన్నారు.

# త్రివిక్రమ్-వెంకీ కాంబో

## హర్షవర్ధన్ రామేశ్వర్ మ్యూజిక్





నువ్వు నాకు నచ్చావ్ సినిమా తర్వాత వెంకటేశ్ , త్రివిక్రమ్ శ్రీనివాస్ క్రేజీ కాంబోలో ఫుల్ లెంగ్త్ సినిమా రాబోతుందని తెలిసిందే. ఇటీవలే గ్రాండ్‌గా లాంచ్ అయిన ఈ మూవీ త్వరలోనె సెట్స్‌పైకి వెళ్లనుంది. అయితే కొన్నాళ్లుగా సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్లుగా రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్, ఎస్ థమన్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. కానీ త్రివిక్రమ్ మాత్రం ఈ సారి రెగ్యులర్ మ్యూజిక్ కంపోజర్లు కాకుండా కాస్త రూటు మార్చబోతున్నాడట. ఈ చిత్రం కోసం మ్యూజిక్ లవర్స్‌కు మరింత నయా ఫీల్ అందించేందుకు యానిమల్ కంపోజర్‌ను తెరపైకి తీసుకువచ్చేందుకు ప్లాన్ చేస్తున్నాడని వార్తలు వస్తున్నాయి. తాజా టాక్ ప్రకారం ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ పేరును పరిగణనలోకి తీసుకుంటున్నాడని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. పాన్ ఇండియా మూవీ లవర్స్‌ను ఎంటర్‌టైన్ చేసేలా ఆల్బమ్‌ను ఎ÷-లాన్ చేస్తున్నట్లు తాజా వార్తలు హింట్ ఇచ్చేస్తున్నాయి. మరి వెంకీ కోసం హర్షవర్ధన్ రామేశ్వర్ ఎలాంటి బీజీఎం, మ్యూజిక్ ఆల్బమ్ రెడీ చేశాడనేది చూడాలి. ఈ ప్రాజెక్ట్‌లో రుక్మిణి వసంత్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో మెరువబోతుండగా..మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. త్రివిక్రమ్ మరోవైపు అల్లు అర్జున్‌తో మైథలాజికల్ ఫిల్మ్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. అల్లు అర్జున్ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబోలో వచ్చే సినిమా పూర్తయిన తర్వాత త్రివిక్రమ్ సినిమా సెట్స్‌పైకి వెళ్లనుందట.



# అనుకోకుండానే వచ్చా..
# ఇక్కడే నిలిచా

## : నయనతార

లేడీ సూపర్‌స్టార్ నయనతార సినీ రంగ ప్రవేశం చేసి 22 సంవత్సరాలు పూర్తయింది. ఈ సుదీర్ఘ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ ఆమె సోషల్ మీడియాలో పంచుకున్న ఒక భావోద్వేగభరితమైన పోస్ట్ ఇప్పుడు వైరల్‌గా మారింది. అభిమానులు, సినీ ప్రముఖుల నుంచి ఆమెకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

తొలిసారి కెమెరా ముందుకు వచ్చి 22 ఏళ్లు గడిచిందని నయనతార తన పోస్టులో పేర్కొన్నారు. “అనుకోకుండానే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాను. సినిమాలే నా ప్రపంచం అవుతాయని అస్సలు ఊహించలేదు. కానీ ఇక్కడి ప్రతి షాట్, ప్రతి ఫ్రేమ్ నన్ను నిలబెట్టాయి, ధైర్యాన్ని ఇచ్చాయి. నన్ను నేనేంటో తెలుసుకునేలా చేశాయి” అని ఆమె రాసుకొచ్చారు. ఈ ప్రయాణంలో తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.తెలుగులో ‘చంద్రముఖి’ సినిమాతో పరిచయమైన నయనతార, అతి తక్కువ కాలంలోనే అగ్ర కథానాయికగా ఎదిగారు. బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్, ప్రభాస్, ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోలతో కలిసి నటించి తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. గతేడాది షారుక్ ఖాన్ సరసన ‘జవాన్’ సినిమాతో బాలీవుడ్‌లోనూ భారీ విజయాన్ని అందుకుని తన మార్కెట్‌ను పాన్ ఇండియా స్థాయికి విస్తరించుకున్నారు.ప్రస్తుతం నయనతార మెగాస్టార్ చిరంజీవి సరసన ఒక సినిమాలో నటిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి ‘మన శంకర వరప్రసాద్ గారు’ అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ ఫ్యామిలీ, కామెడీ ఎంటర్‌టైనర్‌ను 2026 సంక్రాంతికి విడుదల చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. ఇటీవల ఈ సినిమా నుంచి విడుదలైన ‘మీసాల పిల్లా’ పాట సోషల్ మీడియాలో, రీల్స్‌లో ట్రెండింగ్‌లో ఉండటం విశేషం.


# మహేశ్-రాజమౌళి
# సినిమా టైటిల్...‘వారణాసి’?

## ‘అవతార్’ డైరెక్టర్ చేతుల మీదుగా రివీల్!



సూపర్ స్టార్ మహేశ్ బాబు, స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి కాంబినేషన్ లో వస్తున్న పాన్-వరల్డ్ సినిమా గురించి ఒక సెన్సేషనల్ అప్డేట్ బయటకు వచ్చింది. ఇప్పటివరకు అత్యంత రహస్యంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా టైటిల్ ను హాలీవుడ్ దిగ్గజ దర్శకుడు జేమ్స్ కామెరూన్ చేతుల మీదుగా ఆవిష్కరించేందుకు రాజమౌళి భారీ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.వివరాల్లోకి వెళితే... ప్రముఖ హాలీవుడ్ సినిమా ‘అవతార్: ద ఫైర్ అండ్ యాష్’ ప్రమోషన్స్ కోసం జేమ్స్ కామెరూన్ నవంబర్ నెలలో భారత్ కు రానున్నారు. ఇదే సరైన సమయమని భావించిన రాజమౌళి, ఆయనతో తన సినిమా టైటిల్ ను అధికారికంగా ప్రకటించాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ‘ఆర్ఆర్ఆర్’ సినిమాతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న జక్కన్న, ఇప్పుడు తన తర్వాతి సినిమా అప్డేట్ ను కూడా అదే స్థాయిలో ఇవ్వాలని ప్లాన్ చేస్తున్నారు.మరోవైపు ఈ ప్రతిష్ఠాత్మక చిత్రానికి ‘వారణాసి’ అనే టైటిల్ ను పరిశీలిస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కుతున్న సినిమాకు భారతీయ నగరం పేరు పెట్టడం ఏంటని కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అయితే, వారణాసి నగరానికి చారిత్రకంగా, ఆధ్యాత్మికంగా ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉంది. కథకు కీలకమైన అంశం కావడంతోనే రాజమౌళి ఈ పేరును ఎంచుకున్నట్లు తెలుస్తోంది.ఈ గ్లోబ్-ట్రాటింగ్ అడ్వెంచర్ సినిమాలో బాలీవుడ్ నుంచి హాలీవుడ్ కు వెళ్లిన స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ ముఖ్య పాత్రలో నటిస్తున్నారు. దుర్గా ఆర్ట్స్ పతాకంపై కేఎల్ నారాయణ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

# ప్రదీప్ రంగనాథన్ డ్యూడ్ ట్రైలర్..




కోలీవుడ్ యువ హీరో ప్రదీప్ రంగనాథన్ నుంచి వస్తున్న మరో ఇంట్రెస్టింగ్ సినిమా డ్యూడ్. కీర్తీశ్వరన్ డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమాలో ప్రేమలు హీరోయిన్ మమితా బైజు నటించింది. లవ్ టుడే, డ్రాగన్ సినిమాలతో యూత్ ఆడియన్స్ కు బాగా దగ్గరైన ప్రదీప్ రంగనాథన్ తో ప్రేమలుతో యువత మనసులు గెలిచిన మమితా జత కట్టడం ఈ ప్రాజెక్ట్ పై ఇంట్రెస్ట్ ని క్రియేట్ చేసింది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ డ్యూడ్ సినిమా ట్రైలర్ లేటెస్ట్ గా రిలీజ్ చేశారు. ప్రదీప్ రంగనాథ్, మమితా బైజు జతగా.. ఈ ట్రైలర్ చూస్తే ప్రదీప్ రంగనాథ్ మరో ఇంట్రెస్టింగ్ లవ్ స్టోరీతో వస్తున్నాడని అనిపిస్తుంది. లెఫ్ట్ హ్యాండ్ తో పనిచేసే అతను.. సిగరెట్ తాగడం మానేయాలని తన ప్రేయసి చెప్పడంతో చాక్లెట్ తింటూ అలానే మానేస్తాడు. ఐతే ప్రేయసిని దక్కించుకునే క్రమంలో అతను ఏం చేశాడు అన్నది సినిమా కథ. ఇందులో ప్రేమలు మమితా బైజు తనతో జత కట్టగా సినిమాలో డీజే టిల్లు హీరోయిన్ నేహా శెట్టి కూడా మరో హీరోయిన్ గా నటించినట్టు ఉంది. ట్రైలర్ యూత్ కి కావాల్సినంత స్టఫ్ ఉంది. ఎలాగు ప్రదీప్ చేసిన లవ్ టుడే, డ్రాగన్ సినిమాలు ఆడియన్స్ కు సూపర్ గా కనెక్ట్ అయ్యాయి కాబట్టి ఈ సినిమా కూడా అదే టార్గెట్ తో వస్తుందని చెప్పొచ్చు. ట్రైలర్ అంతా కూడా ప్రదీప్ రంగనాథన్ ఎనర్జీతో అదరగొట్టాడు. లవ్, ఎమోషనల్, సెంటిమెంట్, యాక్షన్ ఇలా అన్ని సమపాళ్లలో సినిమాలో ఉన్నట్టు కనిపిస్తున్నాయి. ఈ సినిమాను ప్రదీప్ తో చేయాలని గట్టిగా ఫిక్స్ అయిన కీర్తీశ్వరన్ అతను ఒప్పుకునే వరకు ట్రై చేశాడు. డ్యూడ్ ట్రైలర్ ఇంప్రెస్.. ఫైనల్ గా డ్యూడ్ ట్రైలర్ ఇంప్రెస్ చేసింది. అక్టోబర్ 17న రిలీజ్ అవుతున్న ఈ సినిమా యూత్ ఆడియన్స్ కి ఒక మంచి జోష్ ఇస్తుందని చెప్పొచ్చు. ప్రేమలు సినిమాతో సౌత్ ఆడియన్స్ కి బాగా దగ్గరైన మమితా ఈ డ్యూడ్ తో కూడా అదరగొట్టే ఛాన్స్ ఉన్నట్టే ఉంది. ఐతే సినిమాలో ఆమె రోల్ ని పెద్దగా చూపించలేదు. ప్రదీప్, మమితా ఇద్దరు తమ న్యాచురల్ యాక్టింగ్ తో ఆడియన్స్ ని ఆకట్టుకుంటారనిపిస్తుంది. ట్రైలర్ చూస్తే ప్రదీప్ మరో యూత్ ఫుల్ కంటెంట్ తో వస్తున్నాడని అనిపిస్తుంది. ఈ సినిమాకు సాయి అభ్యంకర్ మ్యూజిక్ కూడా సూపర్ క్రేజ్ తీసుకు రానుంది. ఇప్పటికే సినిమా నుంచి రిలీజైన సాంగ్స్ ఆడియన్స్ కు బాగా నచ్చేశాయి.




# ప్రేమంటే నుంచి
# దోచావే పాట విడుదల

ప్రియదర్శి హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ప్రేమంటే’. నవనీత్ శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ఆనంది హీరోయిన్‌గా నటిస్తున్నారు. సుమ కనకాల కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి 'దోచావే నన్నే నువ్విలా..’ అనే పాటను విడుదల చేశారు. ఈమెలోడీ పాటకు శ్రీమణి లిరిక్స్ అందించారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613